Morning Edition

తెలుగు వెలుగులు
గ్రంథకర్త: వేటూరి ప్రభాకరశాస్త్రి
తెలుగుదనము, తెలుగుసంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము, తెలుగు తేటదనము, తెలుగు కవితా పారమ్యము శ్రీ గారి పాతిక ముప్పయిసంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు.2/ తపాలఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
తపాలా పెట్టె 212, మద్రాసు.

ఆంధ్రపత్రిక

217455

"ప్రగతి"
ప్రతిశుక్రవారం తెలుగు జాతీయ వారపత్రిక
సంపాదకుడు
శ్రీ భండారు చంద్రమౌళ్వీరరావు, బి ఏ
రాష్ట్రీయ ఆర్థిక సామాజిక సమస్యలను ప్రజాస్వామ్యదృష్టితో విమర్శిస్తుంది
ప్రజలకు సరిమైన లోకజ్ఞానమిస్తుంది
ఆగస్టు 15 నుంచి ప్రాంతాలు
చందా ఏడాదికి రు 6/- ఆరునెలలకు రు 3/4/0
ప్రతికాపీ ఏడెంట్లు కావాలి
కార్యాలయం వరంగల్లు, N S R

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 124 WEDNESDAY 3rd AUGUST 1949 వెల ఒకఅణా { Founder: K.NageswaraRao

దేశభద్రతకు ముప్పేర్పడేపరిస్థితుల్లో రిపబ్లిక్ అధ్యక్షునికి అసాధారణాధికారాలు

రెండు నెలల వరకూ అవాంతరస్థితి ప్రకటించవచ్చునని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

డా॥ అంబేద్కర్ ప్రతిపాదనకు పరిషత్సభ్యుల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఇండియాకుగాని, అందులో ఒక ప్రాంతానికిగాని, యుద్ధంవల్లనో, ఆక్రమణవల్లనో, ఆంతరంగిక అశాంతి వల్లనో ప్రమాదం సంభవిస్తుందని యూనియను అధ్యక్షుడికి నమ్మకం కలిగినప్పుడు ఆయన అఖండ అధికారాలు వినియోగపరచి ప్రమాదపరిస్థితి ప్రకటించవచ్చునని నేడు రాజ్యాంగపరిషత్తువారు ఆమోదించారు. ప్రమాదపరిస్థితి ప్రకటించడానికి ప్రమాదం ప్రత్యక్షంగా ఏర్పడనవసరంలేదు. ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంటేచాలు.

ఈ ప్రమాద ప్రకటనకు రెండునెలలు గడువుంటుంది. దానిని పార్లమెంటు పొడిగించవచ్చు. ప్రొ. కే.టి. షా, కాజీ సయ్యదు కరీముద్దీనుగార్లు ఈ ప్రతిపాదనను ప్రతిఘటించుతూ ఇది ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమన్నారు. కృష్ణమాచారి విమర్శలకు సమాధానం చెబుతూ ప్రజాభిమతానికి విరుద్ధంగా ఏమీ జరగదన్నారు.

డా॥ అంబేద్కరుగారు అధ్యక్షుని అత్యవసరాధికారాలకు సంబంధించిన 275 వ క్లాజును ప్రతిపాదించిరి. యుద్ధంవల్లగాని, విదేశ దురాక్రమణవల్లగాని, ఆంతరంగిక సంక్షోభంవల్లగాని వయాత్తు దేశానికి అయినా లేదా దేశంలోని ఏదైనా ఒకానొక అంతర్భాగానికి గాని ప్రమాదం ఏర్పడినట్లయితే, అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లుగా అధ్యక్షుడు ప్రకటించవచ్చును.

ఈ ప్రకటనను ఉపసంహరిస్తూ, అధ్యక్షుడు దరిమిలాను ఎప్పుడుపడితే అప్పుడు మరో ప్రకటన చేయవచ్చును. అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లుగా అధ్యక్షుడు ప్రకటన చేయవలసి వచ్చునప్పుడు అధ్యక్షుడు ఆ ప్రకటనను ఉభయ శాసనసభలకు నివేదించవలెను. ప్రకటన కాలవ్యవధి రెండు నెలలు; ఉభయ శాసనసభలు కాలవ్యవధిని పొడిగిస్తూ తీర్మానాలుచేస్తే తప్ప లేకపోతే, ప్రకటన రెండు నెలలు కాగానే దానంతటది రద్దు అయిపోతుంది.

దిగువ శాసనసభ రద్దుచేయబడివున్న తరుణంలో అలాంటి ప్రకటన చేయవలసి రావటమో, లేదా, పైనపేర్కొనబడిన

(8-వ పేజీ చూడుడు)

సెప్టెంబర్ సమితి సమావేశానికి భారత ప్రతినిధులు

బి.యన్.రావు నాయకత్వం వహించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఐక్యరాజ్య సమితిలో భారతప్రభుత్వం తరపున శాశ్వత ప్రతినిధిగా పనిచేయుచున్న సర్. బి యన్. రావు సెప్టెంబర్ 19 న లేక్ సక్సెసులో సమావేశం కాబోతున్న సమితి సమావేశంలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరించునని తెలియుచున్నది. నవనగర్ జాంసాహెబ్, బి. శివరావ్, సుచేతా, కృపలానీ సోజాగారలు ప్రతినిధివర్గంలో సభ్యులుగా వుండారు. సమితి సమావేశంలో చర్చకువచ్చే విషయములలో, దక్షిణాఫ్రికా భారతీయ సమస్య, స్వపరిపాలన ప్రాంతాల ప్రభుత్వాల గురించి ధర్మకర్తృత్వసంఘ నివేదిక, ఇటలీ వలసల భవిష్యత్తు, ఇండోనీషియా సమస్య, యీ మొదలగువాటి యెడ భారత ప్రతినిధివర్గం అత్యంతాసక్తి ప్రదర్శించును.

కమ్యూనిస్టు సభికుల పై కలకత్తా పోలీసు కాల్పులు

కలకత్తా, ఆగస్టు 2: ఈ సాయంకాలం, కలకత్తాలో పోలీసులు, ఒక ప్రజాసమూహంపై కాల్పులు జరుపవలసి వచ్చింది. హజరా పార్కులో, కమ్యూనిస్టులు సభ జరుపుచుండగా, బయట ఒక యువకుడు అభ్యంతరకరమైన కరపత్రాలను పంచుచుండెను. ఇతనిని పోలీసులు అరెస్టుచేయడంతో సభ జరుపుచున్నవారు పోలీసులపై రాళ్ళురువ్వ నారంభించిరి అంతట పోలీసులు ముందు బాష్పవాయువుపయోగించిరి. తరువాత, ఒకసారి కాల్పులు జరిపిరి. కాల్పుల ఫలితంగా ఎవరూ గాయపడలేదు. కాని రాళ్ల దెబ్బలు మూలంగా 7 గురు కాన్‌స్టేబిల్సు, యిద్దరు పోలీసు ఉద్యోగులు గాయపడ్డారు.

నవంబర్‌లో మాస్కోకు లియాఖత్ ప్రయాణం

రష్యా ప్రత్యేక విమానం పంపే సూచన

కరాచీ, ఆగస్టు 2. పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ వచ్చే నవంబర్‌లో మాస్కోకు ప్రయాణమై వెళ్లునని నేడు అధికారరీత్యా తెలియవచ్చినది. ఈయన కోసం సోవియట్ ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని కరాచీకి పంపుతుందని గూడా తెలియవచ్చినది.

లండన్‌కు భారత ఆర్థికశాఖ కార్యదర్శి ప్రయాణం

బొంబాయి, ఆగస్టు 2. భారతప్రభుత్వ ఆర్థికశాఖా కార్యదర్శి కె. ఆర్. కె. మీనన్ బొంబాయినుండి విమానంలో లండన్ బయలుదేరి వెళ్లారు. ఈయన, లండన్, వాషింగ్టన్ నగరాలలో భారత రాయబారి కార్యాలయాల ఆర్థిక వ్యవహారాలను దర్శించి వస్తాడు.

'రాష్ట్రభాషగా హిందీయేవుండాలి'

డా॥ అంబేద్కర్ సవరణ ప్రతిపాదన: వ్యక్తిస్వాతంత్ర్య రక్షణ నిబంధన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 2: రాష్ట్రభాషగా హిందీయే వుండాలి అంటూ రాజ్యాంగ రచనా సంఘాధ్యక్షులున్నూ, భారత న్యాయ శాఖామాత్యులున్నూ అయిన డా॥ అంబేద్కర్ భారత ముసాయిదా రాజ్యాంగంలో సవరణ అవసరమంటూ నేడు నోటీసు ఇచ్చారు.

ఇప్పటికి కొన్ని నెలలుగా దేశంలో బహు వాదోపవాదాలకు గురిఔతూవున్న రాష్ట్రభాషావిషయకమైనవి. చికిత్సకుఇదిభరతవాక్య ప్రాయంగా వున్నదని అనుకుంటున్నారు.

ఇంతేకాకుండా వ్యక్తి స్వాతంత్ర్యాన్ని సంరక్షించే నిమిత్తంగూడా ఒక అంశాన్ని రాజ్యాంగంలో చేరుస్తున్నారు. ఏ వ్యక్తినైనా ఏదో నేరానికి అరెస్టుచేసినట్లయితే అరెస్టుచేసిన 24 గంటలలోగా మేజస్ట్రేటు ముందు హాజరుబరచాలని ఆతనికి పోలీసులతో సంప్రదించుకొనే సావకాశం గూడా వుండాలని ఈ అంశం స్పష్టపరుస్తుంది.

కాని విద్రోహచర్యలు జరుపుతున్నందున అతిప్రమాదకరమైన వ్యక్తిగా పరిగణింపబడి అరెస్టు చేయబడినవారికి ఈ హక్కు వుండదు. వారిని ఇట్లా మేజస్ట్రేటుముందునిలబెట్టాలనే నియమంలేదు. కాని ప్రతి ఆరునెలలకు వారి అభియోగాలను పునః పరిశీలిస్తూ వుంటారు. హైకోర్టుకు చెందిన ముగ్గురు న్యాయమూర్తులు ఈ పరిశీలన చేస్తారు.

ఈ విద్రోహ వ్యక్తుల్ల విషయంలో డిటెన్షను అవసరమని వారికి నమ్మకం కలగకపోతే, అది అంతటిలో రద్దయిపోతుంది. దేశక్షేమంకోసం, దేశంలో శాంతి భద్రతలకోసం డిటెన్షన్ అవసరమని వారికి నమ్మకంకలిగితే అది పొడిగించబడుతుంది.

కొత్త చీఫ్ కమీషనర్ రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: కేంద్రప్రభుత్వం స్వాధీనపర్చుకొన్న, కచ్, హిమాచల ప్రదేశ్, భోపాల్, రాంపూరు విలాస్‌పూర్ సంస్థానములు, చీఫ్ కమీషనర్ రాష్ట్రాలుగా మార్చబడినవి.

భారతపరిశ్రమాభివృద్ధికి బ్రిటిష్ అమెరికన్ నిపుణులు

బొంబాయి, ఆగస్టు 2: భారతదేశంలోని పరిశ్రమలను అభివృద్ధిచేయటంలో వివిధ ప్రణాళికలను అమలుజర్పటానికి గాను భారతప్రభుత్వం త్వరలో కొంతమంది అమెరికన్, బ్రిటిషు నిపుణులను నియోగిస్తుంది.

భారతప్రభుత్వ పరిశ్రమల సరఫరాశాఖ డైరెక్టరు జనరల్ డా॥ జె. సి. ఘోష్ లండన్ బయలుదేరటానికి ముందు పి.టి.ఐ. విలేఖరితో ప్రసంగిస్తూ, లండన్‌లో తానున్న 5 రోజులలోను, ఇండియాలో పరిశ్రమల ఏర్పాటులో టెక్నికల్ సహాయం చెయ్యాల్సిందని భారత ప్రభుత్వం రాయబారాలు జరుపుతున్న వివిధ పారిశ్రామిక వేత్తలను కలుసుకొంటానని చెప్పారు. డా॥ ఘోష్ నేడు బొంబాయి నుండి విమానంలో లండన్ వెళ్ళారు.

ఆగస్టు 17 న లేక్‌సక్సెస్‌వద్ద జరుగనున్న ఐక్యరాజ్యసమితి శాస్త్రవేత్తల మహాసభలో భారతదేశం తరపున పాల్గొంటున్న ప్రతినిధివర్గంలో ఘోష్ కూడ ఉన్నారు. అక్కడికు వెళ్ళినప్పుడు అమెరికా నిపుణులను కూడ నిర్ణయించటం జరుగుతుందని ఘోష్ అన్నారు.

డా॥ ఘోష్ ఫ్రాంకుఫర్టు కూడ వెళ్ళి భారతదేశానికి జర్మనీ పరిశ్రమ యంత్రాలను సంపాదించే విషయాన్ని గురించి పశ్చిమజర్మనీ అధికార్లతో సంప్రదిస్తారు. ఫ్రాంకుఫర్టునుండి ఘోష్ కోపెన్‌హాగన్ వెళ్ళి అంతర్జాతీయ శాస్త్రవేత్తల సంఘ వార్షిక సమావేశంలో పాల్గొంటారు. అక్కడనుండి పారిస్‌వచ్చి ఐక్యరాజ్య సమితి ఆర్థికసాంఘిక వైజ్ఞానిక సంఘ సమావేశాల్లో పాల్గొని అక్టోబరు మొదటి వారంలో ఇండియా తిరిగివస్తారని తెలుస్తున్నది.

బియ్యం వాడకం తగ్గించి పొదుపు మార్గాలు చేపట్టాలి

ఢిల్లీ సమావేశంలో రాష్ట్ర ఆహారమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ప్రజలంతా బియ్యం వాడకాన్నితగ్గించి, పొదుపుమార్గాలను చేపట్టాలని ఢిల్లీలో గత రెండు రోజులుగా సమావేశమవుచున్న రాష్ట్ర ఆహారమంత్రులు నిర్ణయించారు.

రేషన్ ఆహారధాన్యాలు నాణ్యమైనవి సప్లయిచేయవలెనని సిఫార్సుచేశారు. 1951 తరువాత ఆహారధాన్యాల దిగుమతులకు స్వస్తిచెప్పటకు లోగడ భారతప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఆమోదించారు.

పొదుపుచర్యలను అమలుజరుపుటకు సంబంధించిన వివరములను తయారుచేసేబాధ్యత కేంద్రప్రభుత్వానికి వదలివేయబడింది. ధాన్యసేకరణ, రవాణా, గిడ్డంగులు, చిల్లరఅమ్మకం మొదలగు వాటన్నింటిపైనా ప్రభుత్వం ఆజ్ఞాయుక్తమైనదిగా ఉండాలనిసూచించారు

వివిధ రాష్ట్రాలసంస్థానాల ఆహారశాఖామంత్రుల సమావేశము నేటితో సమాప్తమైనది యీసమావేశములో యీ క్రిందితీర్మానములు చేయబడెను.

1951 సంవత్సరాంతరము వివేశాలనుండి ఆహారధాన్యములను దిగుమతి చేయరాదని ఇండియా గవర్నమెంటు చేసిన నిర్ణయమును యీ సభవారు పర్యవేక్షించునారు ఈ నిర్ణయమును ప్రయోజనకారిగా చేయుటకు రాష్ట్రప్రభుత్వములు సంస్థానప్రభుత్వములు తోడ్పడవలెను.

రాగల 3 సంవత్సరములకొరకుతయారు చేయబడిన ప్రాతిపదిక వ్యవహారి పథకమును అమలుపరచినతర్వాత ఆ పథకము యొక్క పురోభివృద్ధిని 1950 జనవరిలోను 1951 జనవరిలోను పరిశీలించవలెను. అధికాహారోత్పత్తి విషయములోను ప్రాక్యూర్మెంటులోను, ఎంతవరకు అభివృద్ధి కన్పించినదో అప్పుడు పరిశీలించవలెను.

దాన్యాపంటధర సెప్టెంబరుమాసంలో నిర్ణయించవలెను. కొన్ని ప్రాంతాలలో యీ దాన్యాపంట మహినూలు ఇంకా త్వరగానే అగుపడుతుండగలదు. గనుక వచ్చే మధ్యలోనే ధాన్యం ధరలకు స్థిరప్రమాణములను నిర్ణయించవలెను

ప్రస్తుతపు రేషనింగున్న ప్రాంతాల్లో ప్రాక్యూర్మెంటున్నూ ఇంకను అమలులోనుండవలసినదే ప్రతి రాష్ట్రమున్ను యిదివరకు చేయుచున్న ప్రాక్యూర్మెంటుగాక అధి

(8-వ పేజీ చూడుడు)

'నామినేటైన కాంగ్రెసువాదులు మునిసిపాలిటీల్లో పనిచేయవచ్చు'

సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

సికింద్రాబాద్, ఆగస్టు 2 హైద్రాబాద్ సంస్థానకాంగ్రెస్ కార్యవర్గం స్వామి రామానందతీర్థగారి అధ్యక్షతన నేటిమధ్యాహ్నం అత్యవసరసమావేశం జరిపింది. మునిసిపాలిటీలలోను, స్థానికసంస్థలలోను కాంగ్రెస్‌వారి నామినేషన్ విషయాన్నిగురించి హైద్రాబాదు ప్రభుత్వానికి సంస్థానకాంగ్రెస్‌కు మధ్యనడచిన ఉత్తరప్రత్యుత్తరాలమీద కార్యవర్గం చర్చజరిపినట్లు తెలుస్తున్నది ఈ సంస్థలలో కొన్నిటిని పునర్నిర్మించటం జరిగింది.

మునిసిపాలిటీలకు, యితర స్థానికసంస్థలకు ప్రభుత్వంచే నామినేటు చేయబడిన కాంగ్రెస్‌వారులు అందులో పనిచేయవచ్చునికార్యవర్గం నిర్ణయించింది. సంస్థాన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కె. కె. ప్రాణాచార్య నేటిరాత్రి ఒకప్రకటన చేస్తూ, మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపటంలో ప్రభుత్వం ఏవిధమైన విలంబనము చేయరాదని కాంగ్రెస్ అభిప్రాయపడుతున్నదని చెప్పారు. సంస్థానకాంగ్రెస్ యీవిషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసింది. ప్రభుత్వం జూలై 29న కాంగ్రెస్ అధ్యక్షునకు జాబువ్రాస్తూ, ఓటర్ల జాబితాలు పూర్తిఅయినంటనే యీ సంస్థలకు ఎన్నికలు జరిపెదమని తెలియజేసింది

బాజ్పాయ్‌తో కాశ్మీర్ కమీషన్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 కాశ్మీర్ కమీషన్ అధ్యక్షుడు సాంపర్, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి స్వంత ప్రతినిధి ఎరిక్ కోల్బన్ నేడు, భారతప్రభుత్వ విదేశాంగ వ్యవహారశాఖా కార్యదర్శి గిరిజా శంకర్ బాజ్‌పాయ్‌ని కలుసుకొన్నారు కమీషన్ తీర్మానంలోని మిగతా అంశములను అమలుపరిచే విషయమై, అనగా యుద్ధ విరమణ సంధి, జనవాక్య నిర్ధారణగురించి వీరు చర్చించారని తెలియుచున్నది.

అమెరికాలోకి అసంఖ్యాకంగా కమ్యూనిస్టు ఏజంట్ల ప్రవేశం

మారువేషాలలో తీరంలో దిగుతున్నారని సెనేట్ న్యాయవిచారణాధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 2: కమ్యూనిస్టు ఏజంట్లు, అసంఖ్యాకంగా అమెరికాలోనికి ప్రవేశిస్తున్నారని, సెనెట్ సభ్యుడు పాట్ కారెన్ వెల్లడించాడు.

ఈయన, సెనెట్ న్యాయవిచారణ సంఘానికి (డెమొక్రాటిక్) అధ్యక్షుడు గూడా. తన సంఘం ఎదుట యివ్వబడిన సాక్ష్యమునుబట్టి కమ్యూనిస్టులు, నావికులుగా మారువేషములతో వస్తున్నారని యీయన అన్నాడు మరికొంతమంది నౌకలనుండి దిగి చిన్నచిన్న నావలలో, తీరంలో రెండురు రురుగా దిగుతున్నారట.

కొంతమంది, కెనడా, మెక్సికో సరిహద్దులదాటి దొంగతనంగా లోపల ప్రవేశిస్తున్నారట.

ఈ కమిటీ, అమెరికాలో విదేశీయుల ప్రవేశమునుగురించి విచారించుచున్నది

హైద్రాబాదుప్రభుత్వ పారిశ్రామికనిధి

3½ కోట్ల రూ॥ పెరుగుదల

హైద్రాబాదు, ఆగస్టు 1. 20 ఏళ్ల క్రింద కోటి రూ॥ లతో మాత్రమే స్థాపింపబడిన హైద్రాబాదు ప్రభుత్వపు పారిశ్రామికనిధి ఇప్పుడు 4,45,71,000 రూ॥ పెరిగిందని నేడొక అధికారప్రకటన వెలువడినది

ఈనిధి ఇంతపెరగటానికి కారణం వడ్డీలు, డివిడెంట్లు, ఏజెన్సీకమిషన్లు, షేర్ అమ్మకాలపై లాభాలు మున్నగువాటి ద్వారా వచ్చిన ఆదాయమేనని, నిధి యొక్క ధనమంతా 24 జాయింటుస్టాక్ కంపెనీల వాటాలలో నిక్షేపింపబడివున్నదని, కూడా ప్రకటింపబడింది

పారిశ్రామికనిధికి చెప్పు సెప్టెంబరు 30 తో అంతమయ్యేసంవత్సరంలో వచ్చిన ఆదాయమొత్తం 14 లక్షల 13 వేల రూ॥ లనీ, ఖర్చు 2లక్షల 87 వేల రూ॥ లనీ ప్రకటన తెలుపుతున్నది

సంయుక్త ఇండోనీషియా భావి ప్రతిపత్తి: రిపబ్లిక్ ఫెడరలిస్టుల ఒప్పందం

బటేవియా, ఆగస్టు 2 ఇండోనీషియా రిపబ్లికనులూ, ఫెడరలిస్టులూ కలిసి ఇక్కడ మూడు రోజులుగా జరిపిన రెండవ సమావేశం ఫలితంగా భావి ఇండోనీషియా సంయుక్తరాష్ట్ర స్వరూప ప్రతిపత్తును గురించి స్థూలంగా ఏకాభిప్రాయం ఏర్పడినట్టు బయట పెట్టబడింది

ఈ ప్రాతిపదికపైనే త్వరలో హేగులా డచ్చివారితో సంప్రతింపులు ఆరంభమవుతవి. ఈ నూతన రాజ్యానికి డచ్చి సింహాసనంతో సంబంధం ఉంటుంది.

అధికారరీత్యా ఏర్పాటు చేయబడిన బహిరంగ సమావేశంలో రిపబ్లికు ప్రధాని మహమ్మదు హట్టా, ప్రధానమంత్రియైన అగ్యతుడు సుల్తాను హమీదుగార్లు ఈ సమావేశాలలో రిపబ్లికనులకూ, ఫెడరలిస్టులకూ సమకూడిన ఐక్యతనుగురించి మాట్లాడారు. ఈ ఐక్యత ఇంకా హెచ్చి విజ

(8-వ పేజీ చూడుడు)

The PROVED
FIELD-MARSHALL
DIESEL TRACTOR
A fine 38/40 B H P Diesel tractor for agricultural purposes using inexpensive diesel fuel. The tractor for continuous service and real hard work
MORE WORK FOR LESS COST!

FIELD MARSHALL
MARSHALL, SONS & CO. (INDIA) LTD.
CALCUTTA • BOMBAY • MADRAS • NEW DELHI • BANGALORE
MSX 4

గంటల పంచాంగం

విరోధి సం॥ శ్రావణ శు॥ దశమి
1949 సం॥ ఆగస్టు 3 బుధవారం
బు॥ దశమి రా. 2 28 అనూ రా. 12-6
వర్జ్యం ఉ 6-11 కు. తె. 5-37 ల.
శు॥ ఏకాదశి ఆగస్టు 4 గురువారం
శు॥ ఏకాదశి రా. 1-25 త్వే రా. 11-45
వర్జ్యం ఉ 7-12 కు.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ శ్రావణ శు॥ దశమి
బుధవారం

ఇండోనీషియా

నాల్గు సంవత్సరముల క్రితము ద్వితీయ ప్రపంచసంగ్రామం జయప్రదముగ పరిసమాప్తమైనప్పటి నుండియు ప్రజ్వరిల్లుచుండిన ఇండోనీషియా 'యుద్ధము' నేటి సాయంత్రము ఇరుపక్షములకు గౌరవప్రదముగ ముగియనున్నదను వార్త శాంతికాముకులందరికి సంతోషకారకము కాగలదు. ఇండోనీషియాలో డచ్ సామ్రాజ్య ప్రభుత్వ మింతవరకు అనుసరించుచుండిన విధానము ప్రాచ్యప్రపంచము నంతను యుద్ధరంగము చేయగలదని, తత్ఫలితముగ ప్రాక్-పశ్చిమ ప్రపంచములకు తృతీయ సంగ్రామము తప్పనిసరియగునని ప్రపంచ రాజకీయవేత్తలందరు అభిప్రాయపడిరి. హేగ్ ప్రభుత్వము ఇండోనీషియాలో ప్రారంభించిన సైనిక చర్యలు ప్రపంచ శాంతికి భంగము కల్గింపగలవని భావించియె రెండు సంవత్సరముల క్రితము భారతదేశము ఈ సమస్యను ఐక్యరాజ్యసమితికి నివేదించియుండెను. అందుపై డచ్-రిపబ్లికను పక్షములకు సమాధానము కుదుర్చుటకు ఐక్యరాజ్యసమితి ఒక మధ్యవర్తి సంఘమును నియమించెను. డచ్ ప్రభుత్వము ఇంతవరకు యథార్థస్థితిని గ్రహించి సామ్రాజ్య విధానము విసర్జింప సిద్ధము కాలేక పోయినందున సమితి మధ్యవర్తి సంఘము దాదాపు రెండు సంవత్సరములు తీవ్రముగ కృషి చేసినను పరిస్థితులను చక్కచేయలేకపోయెను.

ఉభయపక్షములకు ఒడంబడికను కుదిర్చినను, ఆ ఒడంబడిక మరతులను హేగ్ ప్రభుత్వము అమలు జరుపునట్లు చేయలేకపోవుటెగాక, రెన్విల్లే ఒడంబడికకు విరుద్ధముగ ఒడంబడికను ఉల్లంఘించుచు గత డిసెంబరులో హాలెండ్ తిరిగి భారీ ఎత్తున సైనిక చర్యలను ప్రారంభింపగా, సమితి ఉపసంఘము ఈ దురాక్రమణను నివారింపలేకపోయెను. అప్పటినుండియు సమితి ఉపసంఘము విచారించిన ఈ సమస్యను పరిష్కరించి రిపబ్లిక్ స్వాతంత్ర్యమును కాపాడి ఈ ప్రాంతమున శాంతిని నెలకొల్పుటకు ప్రశంసనీయమైన కృషి చేసెను. ఆ కృషి ఫలితమె ఇండోనీషియా జాతీయ నాయకుల విడుదల, జొగ్జకర్తాలో రిపబ్లిక్ ప్రభుత్వపునః ప్రతిష్ఠ, హేగ్‌లో రౌండ్ టేబిల్ సమావేశమున పాల్గొనుటకు ఇరుపక్షముల అంగీకారము.

ఇండోనీషియా రిపబ్లికను ప్రభుత్వమును హాలెండ్ గుర్తించినగాని తాము యుద్ధ విరమణకు తగిన చర్యలు తీసుకొనజాలమని సాకర్నో ప్రభృతులు మొదటి నుండియు ప్రకటించుచుండిరి. ప్రతిష్ఠమై నిలబడి డచ్ ప్రభుత్వము ఇందుకు సమ్మతింపక పోయినను, తుదకు పరిస్థితులు ప్రమాదకరమగుటవలన అందుకు సమ్మతింపవలసివచ్చెను. రిపబ్లికను నాయకులు లోగడ తమ వాగ్దానములు పాలించి జొగ్జకర్తాలో రిపబ్లికను ప్రభుత్వ పునరుద్ధరణ కలాపము పూర్తి అయిన వెంటనే యుద్ధ విరమణ ఒడంబడికను సాధించుటకు పూనుకొనిరి. ఇరుపక్షములు సమాధానమునకు ఆత్రముగ నుండుటవలన డచ్-ఇండోనీషియా సామరస్యమునకు, సఖ్యతకు, ఇండోనీషియా శాంతికి అత్యంతావశ్యకమైన యుద్ధ విరమణ ఒడంబడిక సాధ్యమైనది. ఐక్యరాజ్యసమితి మధ్యవర్తి సంఘము నిర్వహింపవలసిన కార్యకలాపము ఈ ఒడంబడిక కుదురుటతో పూర్తియైనది. ఈ శుభాంతమునకు ఈ సంవత్సరారంభములో భారత రాజధానియందు జరిగిన అఖిలాసియా మహాసభ కూడ కారణము గనుక ఈ ఒడంబడిక అఖిలాసియాకు సంతృప్తికరముగ నుండగలదు.

ఇండియాకు త్వరలోనే ప్రపంచబ్యాంక్ అప్పు

బ్యాంక్ ఉద్యోగులహామీ

వాషింగ్టన్, ఆగస్టు 1: తన ఆర్థికాభివృద్ధి నిమిత్తం అప్పు ఇవ్వమని ఇండియా పెట్టుకున్న దరఖాస్తుపై ప్రపంచ బ్యాంకు త్వరలోనే తగిన చర్యతీసుకోబోతున్నదని ప్రపంచ బ్యాంక్ ఉన్నతోద్యోగి వర్గాలు నేడిక్కడ భారత ప్రతినిధులకు గట్టిగా తెలియజేశారు.

ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు యూజీన్ బ్లాక్ ఇంతకు ముందే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ భారత ప్రతినిధి రాయ్ లండన్ వెళ్ళటం వల్ల సంప్రదింపులు తాత్కాలికంగా ఆగిపోయినవనీ, అతడు బుధవారం తిరిగి రాగానే తిరిగీ ప్రారంభించవలసినదనీ తెలియజేశాడు. సంప్రదింపులు ఎప్పుడు ముగిసేదీ మాత్రం అతడు తేల్చి చెప్పలేదు.

ఈ కింది అవసరాల కోసం ఇండియా ప్రపంచ బ్యాంకును డాలర అప్పు కోరిందని బ్లాక్ తెలియజేశాడు: (1) భారతీయ రైల్వేలకు కావలసిన ఇంజన్లు (2) దీహోల్‌లోని బొగ్గారో ఉష్ణోద్భవ విద్యుచ్ఛక్తి యంత్ర స్థాపనకు కావలసిన పరికరాలు (3) బంజరుభూములుల్లో కలుపుతీసే యంత్రాలు.

ఈ సం॥ మొదట్లో ప్రపంచబ్యాంకు ఇండియా ఆర్థిక పారిశ్రామిక పరిస్థితులను పరిశీలించి రమ్మని ఒక పరిశీలనసంఘాన్ని పంపింది. అది మార్చిలో తిరిగి వచ్చినప్పటినుండి వాషింగటనులో ఈ సంప్రదింపులు ప్రారంభమైనవి.

మాంచెస్టర్ గార్డియన్ విజ్ఞప్తి

మాంచెస్టర్, ఆగస్టు 1: ఇండియా పాకిస్థాన్లకు ఇతోధికంగా విదేశాలనుండి ఆర్థిక సహాయం లభించవలెనని చెబుతూ మాంచెస్టర్ గార్డియన్ ఈవేళ ఒక సంపాదకీయం వ్రాసింది.

"జపాను దక్షిణ కొరియా, జర్మనీలలో కుంభపోతగా డబ్బు కురిపించడం కన్న అందులో కొంత ఇండియా పాకిస్థాన్లలో పెట్టినట్లయితే ఇంకా ఎక్కువ లాభకారి అవుతుంది. విదేశాలు ఇండియాకు ఎరువులు, వ్యవసాయపరికరములు మొదలైనవి సప్లయిచేసి అధికాహారోత్పత్తి కార్యక్రమంలో తోడ్పడవలెను. మార్షల్ సహాయ కార్యక్రమమును యూరప్‌కే పరిమితం చేయవలెనా? ఆ సూత్రమును ఇతర దేశాలకుకూడా విస్తరింపజేయవలెనా? అన్నదే అసలుప్రశ్న. భారతదేశం తన విదేశ ద్రవ్యమునంతను ఆహారధాన్యముల దిగుమతులక్రింద వెచ్చిస్తున్నంతవరకూ, పారిశ్రామికంగా ఆదేశం అభివృద్ధిజెందే అవకాశంలేదు. ఎందుచేతనంటే యంత్రసామగ్రిని తెప్పించుకోవడానికి భారతదేశం చేతిలో తగినంత విదేశ ద్రవ్యంలేదు. భారతదేశ ప్రజల జీవన ప్రమాణమును ప్రమాదకరమైన ప్రస్తుత స్థాయినుండి లేవనెత్తవలెను. బ్రిటన్ కూడా ఇండియాకు ఈ విషయంలో యథాశక్తిగా తోడ్పడవలెను.

ఇండోనీషియా రిపబ్లికను ప్రభుత్వమును హాలెండ్ గుర్తించినగాని తాము యుద్ధ విరమణకు తగిన చర్యలు తీసుకొనజాలమని సాకర్నో ప్రభృతులు మొదటి నుండియు ప్రకటించుచుండిరి. ప్రతిష్ఠమై నిలబడి డచ్ ప్రభుత్వము ఇందుకు సమ్మతింపక పోయినను, తుదకు పరిస్థితులు ప్రమాదకరమగుటవలన అందుకు సమ్మతింపవలసివచ్చెను. రిపబ్లికను నాయకులు లోగడ తమ వాగ్దానములు పాలించి జొగ్జకర్తాలో రిపబ్లికను ప్రభుత్వ పునరుద్ధరణ కలాపము పూర్తి అయిన వెంటనే యుద్ధ విరమణ ఒడంబడికను సాధించుటకు పూనుకొనిరి. ఇరుపక్షములు సమాధానమునకు ఆత్రముగ నుండుటవలన డచ్-ఇండోనీషియా సామరస్యమునకు, సఖ్యతకు, ఇండోనీషియా శాంతికి అత్యంతావశ్యకమైన యుద్ధ విరమణ ఒడంబడిక సాధ్యమైనది. ఐక్యరాజ్యసమితి మధ్యవర్తి సంఘము నిర్వహింపవలసిన కార్యకలాపము ఈ ఒడంబడిక కుదురుటతో పూర్తియైనది. ఈ శుభాంతమునకు ఈ సంవత్సరారంభములో భారత రాజధానియందు జరిగిన అఖిలాసియా మహాసభ కూడ కారణము గనుక ఈ ఒడంబడిక అఖిలాసియాకు సంతృప్తికరముగ నుండగలదు.

అయుంధాలతో కాశ్మీర్ సమస్యాపరిష్కారం

సరిహద్దు ప్రధాని కయూంఖాన్ అభిప్రాయం

పెషావరు, ఆగస్టు 1: మర్దాన్ జిల్లాకు చెందిన రుస్తుంలో సరిహద్దురాష్ట్ర ప్రధాని ఖాన్ అబ్దుల్ కయూంఖాన్ ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్యను న్యాయబద్ధము, ధర్మసమ్మతము అయిన జనవాక్య నిర్ధారణ ద్వారా పరిష్కరించుకోడానికి సరిహద్దు రాష్ట్ర ప్రజలు కృతనిశ్చయులై వున్నారనీ, ఈ విధంగా ఈ సమస్య శీఘ్ర అవసరమైతే, ఆయుధ ప్రయోగంద్వారా పరిష్కరిస్తారనీ అన్నారు.

ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం పాకిస్థాన్‌పట్ల అనుసరిస్తున్న ప్రతికూల వైఖరిని గురించి మాట్లాడుతూ, ఆఫ్ఘనిస్థాన్ రాజవంశపు భయంకారణమే దీనికి కారణమనీ, పాకిస్థాన్ స్థాపన ఫలితంగా ప్రజాస్వామ్య ఉద్యమ ప్రచారానికి చేకూరిన ఊతం కారణంగా ఈ రాజవంశం తన భవిష్యత్తును గురించి ఆందోళన చెందుతున్నదని కూడా అబ్దుల్ కయూంఖాన్ అన్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో కూడా ప్రజాస్వామ్య పరిపాలనా విధానం ఏర్పడినప్పుడు పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్ ప్రజలు సఖ్యతతో మెలగ గలరని కూడా జోస్యం చెప్పారు.

జప్రుల్లాఖాన్ వ్యాఖ్య

కరాచీ, జులై 31: పాకిస్థాను కొన్ని పనులచేయ నిష్టపడేయెడల ఇండియా ప్రభుత్వమువారు తను సేనలను కాశ్మీరు నుండి ఉపసంహరించి ఐక్యరాజ్య సమితి అజమాయిషీని నిష్పాక్షికమైన బ్లెబిసైటు జరుప సిద్ధముగానున్నారు' అని కాశ్మీరు తగాదాను ఐక్యరాజ్యసమితికి నివేదించుటకు పూర్వము, 1947 సం॥ నవంబరులో భారతప్రధాని పాకిస్థాను ప్రధానికి తంతి పూర్వకముగా తెలిపెనని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా గారు గతరాత్రి యిచ్చిన ఉపన్యాసంలో చెప్పిరి.

"ఈవిధముగా చేయ భారతదేశమును ప్రోత్సహించుటకు మేము 1948 సం॥ ప్రారంభమునుండి కృషిచేయుచుంటిమి. కాని మా ప్రయత్నములు యింతవరకు ఫలించలేదు." అని ఆయన 'పాకిస్థాను: ఐక్యరాజ్యసమితి' అను విషయముపై ముచ్చటించుచు చెప్పెను.

'కాశ్మీరునుండి కొండజాతులను ఉపసంహరించవలెనని భారత ప్రధాని 1947 సం॥ నవంబరు తంతివార్తలో పాకిస్థాను ప్రధానిని కోరెను.

కాశ్మీరు నుండి వెళ్లిపోవలసినదని కొండ జాతులను ప్రోత్సహించుటకు మేము భారతదేశముతో కలిసి సైనిక చర్య గైకొనెదరని భద్రతా సంఘములో చెప్పితిమి. జమ్ము కాశ్మీరు నుండి కొండ జాతులను పంపివేయుటలో పాకిస్థాను జయము గాంచెను. కాని కాశ్మీరు సంస్థానములో శాంతి భద్రతలు యేర్పడిన తీరు వాతావరణ భారతదేశము తన సేనలను ఉపసంహరించుకొనలేదు అని జఫ్రుల్లా చెప్పెను.

జునఘడ్

జునఘడ్ సమస్య ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీ కార్యక్రమ పట్టికలో నున్నదాయని యడుగగా ఉన్నదని ఆయన చెప్పెను. ఇందుకే ఐక్యరాజ్య సమితి కమిషనును ఐక్యరాజ్య సమితి కాశ్మీరు కమిషనని పిలువలేదని, ఐక్యరాజ్యసమితి ఇండియా పాకిస్థాన్ కమిషను అని పిలిచిరని ఆయన చెప్పెను. కాశ్మీరు సమస్యను ఏదో విధముగా పరిష్కారము చేసిన మీదటనే ఐక్యరాజ్య సమితి ఇండియా పాకిస్థాన్ కమిషను జునఘడ్ సమస్యను చేపట్ట వీలగునని ఆయన చెప్పెను.

పాత్య పుస్తకముల రవాణా

మదరాసు, ఆగస్టు 1: పాత్య పుస్తకములను గూడ్సు గాని పార్సెలుగ గాని ఎట్టి నిర్బంధము లేకుండా అంగీకరించి వెంటనే రవాణా చేయవలెనని అన్ని స్టేషను మాష్టర్లకు యం. అండ్. యస్. యం. రైల్వే అధికారులు పుత్తర్వులు ఇచ్చిరి. ఈ ఏర్పాటు 1949 సెప్టెంబరు 15 వరకు అమలులో వుండును.

3 వ తరగతి టిక్కెట్ల అడ్వాన్సు బుకింగ్

మదరాసు, ఆగస్టు 1: యం. అండ్. యస్. యం. రైల్వే అన్ని స్టేషనుల నుండి 1949 ఆగస్టు 5 నుంచి బ్రాడ్ గేజిలో 300 మైళ్లు, మీటరు గేజిలో 200 మైళ్లకు మించి ప్రయాణము చేయువారికి 3 వ తరగతి టిక్కెట్లు ఒక రోజు ముందుగా ఇచ్చు ఏర్పాటు చేయబడినది.

కాకినాడ, జులై 31: సుజనరంజనీ ముద్రాశాల ప్రాప్రయిటరు శ్రీ పోతా ప్రగడ బ్రహ్మానందరావుగారు (వయస్సు 23) జులై 27 న కాలకర్మము నొందిరి. (స్వ. వి.)

విదేశీ పెట్టుబడులు

కాంగ్రెస్ ఆర్థికశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 1: "ఎంతో పెట్టుబడులు, యంత్రసామగ్రులు అవసరమైన పెద్దప్రాజక్టులను నిర్మించవలసి రావటం చేతనూ, పెద్దఎత్తున ఆహారం దిగుమతిచేసుకోవలసి రావటంవల్ల విదేశీవ్యాపారంలో మనం పెద్ద పెద్ద మొత్తాలను ఇవ్వతేటంవల్లనూ, ఏదోవిధంగా విదేశపెట్టుబడులను ఎటువంటి షరతులకైనా లోబడి తెచ్చుకొనటంమీదనే మనభవిష్యత్తు ఆధారపడివున్నట్లు ప్రజలకు నమ్మకంకలిగించబడుతున్నది. త్వరగా ఫలితాలుచేకూరాలంటే కొన్నిముఖ్య ప్రాజక్టులకు విదేశీ పెట్టుబడులు, యంత్రాలు, నిపుణకర్మకారులసహాయం అవసరమే కావచ్చును. గాని మనదేశసంపదలను మనప్రజల ఉపయోగంకొరకు మనప్రజలే వినియోగపరచాలన్నదే మన ఆశయమైతే మన ఆర్థిక పథకాలన్నీ, మనదేశీయ అంగబలం మీదనూ, అర్థబలంమీదనూ మాత్రమే ఆధారపడి ఉండాలి." అని అఖిల భారత కాంగ్రెసు ఆర్థిక రాజకీయ పరిశోధన శాఖవారు నేడు వెలువరించిన ఒక సమీక్ష హెచ్చరించినది.

"మన ప్రజల జీవిత పరిస్థితులను అభివృద్ధిచేసి దేశసంపదలు సక్రమాభివృద్ధి పొందాలన్న ఆశయాన్ని సాధించటానికి విదేశీపెట్టుబడులు సాధనాలు మాత్రమే. అయితే మనం అయుక్తమైన సాధనాలను ఉపయోగించి అసలు లక్ష్యం నుంచే వేరు కాకుండా జాగ్రత్తపడవలసి ఉన్నది." అని ఆనివేదిక హెచ్చరించినది.

భారతీయ పారిశ్రామికుల వైఖరిని గురించి ప్రస్తావిస్తూ నివేదిక ఈ విధంగా విమర్శించినది: "పరిశ్రమల విషయంలో ప్రభుత్వం జోక్యంకలిగించుకో కూడదన్న వాదానికి క్రమబద్ధ పథక నిర్మాణ మన్నది పూర్తివిరుద్ధమైనది. భారతీయ పెట్టుబడుదారులు ఎప్పుడు ఏరూపంలో కోరినా ముఖ్యంగా కోరుతున్నది ప్రభుత్వం తమ వ్యవహారాల్లో జోక్యంకలిగించుకో కూడదనే.

పరిశ్రమల మీద ప్రభుత్వ కంట్రోలు ఉండటం అవసరమని చెపుతూ ఆనివేదిక ఈ విధంగా వుద్ఘాటించినది." "పరిశ్రమల కంట్రోలు బిల్లుని ప్రతిఘటించటానికి పారిశ్రామికులు ఎప్పుడు లెక్కలు, పెద్ద మాటలు ఉపయోగించటం కన్నా సక్రమ నిర్వహణ, నిజాయితీతనం ఎక్కువ ఉపయోగపడతవి. కంట్రోలు అధికారాలను ప్రభుత్వం ఉపయోగించటమన్నది పారిశ్రామికుల ప్రవర్తనమీద ఆధారపడి వుంటుందనీ, దీని జాయితీగా ఉండనివాళ్లు మాత్రమే ప్రభుత్వాధికారులకు భయపడవలసి వుంటుందనీ పరిశ్రమలమంత్రి డా॥ ముఖర్జీ వివరించి ఉన్నాడు."

వ్యాపారస్తుల అవినీతి

మీరజ్, ఆగస్టు 1: "భారత దేశంలో ఉన్న వర్గాలన్నిటిలోనూ వ్యాపారస్తులు వారుచేస్తున్న బ్లాక్‌మార్కెట్‌వల్ల అత్యంత నిందార్హులై వున్నారు. ఈ అవినీతి ఇంకా హెచ్చుపెరక్కుండా మనం ఆపవలసి వున్నది వ్యాపారస్తులు నిజంగా బాగుపడాలంటే నిజాయితీతనం అవసరం. మన వర్తకులు తప్పుడు ఎత్తులను మానేస్తేనే మనవ్యాపారం అభివృద్ధి పొందుతుంది." అని మాజీ బొంబాయి ఆర్థికమంత్రి ఎ. బి. లాఠీ నేడిక్కడ ప్రసంగిస్తూ హెచ్చరించాడు.

త్రిపురా సంస్థాన భవిష్యత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఇటీవలనే కూచ్ బీహార్, కాశీ, సెరీఘర్వాల్ సంస్థానాల సమస్యలను పరిష్కారం చేసిన భారత సంస్థాన శాఖవారు ఇక తూర్పు సరిహద్దుల్లో ఉన్న త్రిపురా, మణిపూర్ సంస్థానాల మీదకి తమ దృష్టిని మళ్లించారని తెలుస్తున్నది. త్రిపురా సంస్థానానికి రీజెంట్‌గా వ్యవహరిస్తున్న మహారాణి ఆగస్టు 20వ తేదీ నాటికి ఢిల్లీవచ్చి సంస్థానం అస్సాం పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో దేనితోనైనా లీనం చేయటమో, లేక మలేమియేయటమో నిర్ణయించే విషయమై సంప్రదింపులు జరపవలసినదని సంస్థానశాఖవారు ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

సంస్థానశాఖ సన్నిహిత వర్గాలను విచారించగా, త్రిపురా సంస్థాన విలీనీకరణ కార్యక్రమం విషయమై కొంతకాలం వేచి ఉండటానికి సంస్థాన శాఖవారు నిశ్చయించారనీ, ఈలోపుగా జాతీయ వ్యక్తుల విషయమై గల వివిధాభిప్రాయాలు స్పష్టపడగలవని వారు భావిస్తున్నారనీ తెలియవచ్చినది. అది స్పష్టంగా తేలేవరకూ కేంద్రప్రభుత్వమే త్రిపురాసంస్థాన పరిపాలనా నిర్వహణాన్ని - కూచ్ బీహార్‌లో వలెనే - స్వీకరించగలదని తెలుస్తున్నది. కేంద్రప్రభుత్వం పరిపాలన తీసుకున్న ఒక ఏడాది తరువాత సంస్థానం అస్సాంలో చేరవలసినదీ, లేక పశ్చిమ బెంగాల్‌లో చేరవలసినదీ నిర్ణయించేందుకు నిమిత్తం జనవాక్య స్వీకరణ జరుపుతానని తెలుస్తున్నది.

వామపక్ష ఏకీకరణ

సాధించగలనని శరత్‌బోసు విశ్వాసం

బొంబాయి, ఆగస్టు 1: ఇటీవల కలకత్తా, బొంబాయిలలో జరిగిన ఉపఎన్నికలలో విజయము పొందిన శరచ్చంద్ర బోసు, పురుషోత్తమదాస్ త్రికందాస్‌గారలను అభినందించుటకై బొంబాయి పౌరులు కొందరు ఈవేళ ఇక్కడ సన్మానసభ ఏర్పాటుచేసిరి. ఈ సన్మానసభలో సోషలిస్టు రిపబ్లికన్‌పార్టీ నాయకుడైన శరచ్చంద్రబోసు ఉపన్యసిస్తూ, దేశములో ప్రస్తుతం ఏర్పడియున్న నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రతిఘటించుటకై ఒక సమైక్య వామపక్షం నిర్మితం కావలెనని ఉద్ఘాటించెను. అఖిల వామపక్ష సమ్మేళనము నొకదానిని ఏర్పాటుచేయు విషయమై వివిధ వామపక్ష నాయకులతో తాము చర్చలు జరుపుచుంటిమనీ, ఇంకో పక్షం రోజుల్లో ఈ సంప్రతింపులు జయప్రదముగా పర్యవసించ గలవని తాను విశ్వసించుచున్నాననీ శరచ్చంద్రబోసుగారు చెప్పిరి. "1949 లో అఖిల వామపక్ష సమ్మేళనం అవతరించడం అనేది చారిత్రికంగా అనివార్యమైన సంఘటన. 1947 ఆగస్టు 15 వ తేదీనుంచి ఇంతవరకు భారత దేశం ఒక్క అంగుళమైన ముందుకు జరగలేదు.

ప్రజాసామాన్యానికి చేసినవాగ్దానాలలో ఏదీ కాంగ్రెసు నెరవేర్చలేదు. దేశంలో ఈ నాడు స్వేచ్ఛా స్వాతంత్ర్యములు కూడా మృగ్యమై పోయినవి. ప్రతిరాష్ట్రంలోను శాంతిరక్షణ చట్టాల పేరుతో ప్రజలను అణచివేస్తున్నారు. కేంద్రంలోను, రాష్ట్రాములలోనూ కూడా ఏకపక్ష ప్రభుత్వములే రాజ్యం చేస్తున్నవి. ఏకపక్ష ప్రభుత్వం అవినీతికి, లంచగొండితనానికి, బంధుపక్షపాతానికి దారితీసినవి. బ్రిటిష్ వారి హయాములో ఏ చట్టములను తాము తమ యావచ్ఛక్తితో ప్రతిఘటించారో ఆ చట్టములనే కాంగ్రెసువారిప్పుడు తిరిగి అమలు జరుపుతున్నారు.

తమస్థానే రాజ్యం చేయగలవారు ఇంకొకరు దేశంలో లేరని కాంగ్రెసువారు గనుక అభిప్రాయపడుతూ వున్నట్లయితే, వారు చాలా ఘోరమైన భ్రాంతిలోనే పడి కొట్టుకుంటున్నారని నేను విస్పష్టం చేయగోరుచున్నాను. తిలుచుకుంటే, ప్రస్తుత ప్రభుత్వమును ఏ క్షణానైనా తొలగించవచ్చును. రాజ్యచక్రాన్ని నడపడానికి సమర్థులైనవారు దేశంలో కావలసినంతమంది వున్నారు. ఆసన్నమౌతున్న సంగ్రామానికి మేము సమాయత్తులము అవుతున్నాము. ఆత్మవిశ్వాసంతోను, ధైర్యస్థయిర్యాలతోను మేము ఈ పోరాటం సాగించగలం."

పురుషోత్తమదాసు త్రికందాసుగారు సోషలిస్టుపార్టీ తరఫున మాట్లాడుతూ, అఖిల వామపక్ష సమ్మేళనమునకు బరులు వివిధ వామపక్షాలు సోషలిస్టు పార్టీలో పూర్తిగా లీనమైపోయి ఒకేఒక పక్షంగా ఏర్పడడం పుతమమని చెప్పిరి.

ప్రజాభిప్రాయం ఎటువైపుకు మొగ్గుతున్నదో సూచించడానికి బొంబాయి, కలకత్తాలలో జరిగిన ఉపఎన్నికలే తార్కాణమనీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రబద్ధం కాదని ప్రజలు పూర్తిగా గ్రహించిరనీ ఆయన చెప్పెను.

దండావతే వృత్తాంతం

గ్వాలియర్, ఆగస్టు 1: గాంధీ హత్య కేసులో పోలీసువారిచే కోరబడి పరారీ అయి ఈవేళ అరెస్టుఅయిన దండావతే లష్కర్ పట్టణ వాస్తవ్యుడు. ఇతడు లష్కర్‌లోని హిందూరాష్ట్రసేన అనే మతసంస్థలో పనిచేస్తుండేవాడు. 1948 ఫిబ్రవరి 7 వ తేదీన ఇతర మతసంస్థలతో పాటు ఇదికూడా నిషేధించబడ్డది.

'సింధు అబ్జర్‌వర్' మేనేజర్ మాజీసింధు ప్రధాన్ల కేసు

కరాచీ, ఆగస్టు 1: 'సింధు అబ్జర్‌వర్' ప్రెస్ మేనేజర్ యం. పి. తౌల్ రమణి, మాజీ సింధుప్రధాని మహమ్మద్ అయూబ్ ఖుర్రూ గార్ల మీద తేబడిన 'లిబోల్షెవ్ మిషన్ కేసులో' పీరిగువురికి, స్పెషల్ జడ్జి నరోక 2 సంవత్సరాలన్నారి విడిబైదు విధించారు. వీరిరువురూ దీనిపైన అప్పీలు చేశారు. అప్పీలు తీర్పు యీవేళ చెప్పవలసివుంది. కాని, నేడు ఆగస్టు 8 తేదీకి వాయిదావేయబడ్డది.

డా॥ పట్టాభి

కాశీ, ఆగస్టు 1: కాంగ్రెస్ అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్య గారు ఆగస్టు 31 వ తేదీ ఇక్కడికి వచ్చి కాశీ విద్యాపీఠ కాంగ్రెస్ నేతలు తీసుకొనవలసిన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలుస్తున్నది. కాంగ్రెస్ కార్యదర్శి కళాభవంకట్రామ్, కార్యవర్గ సభ్యుడు డా॥ ప్రఫుల్ల ఘోష్‌లు అయన వెంబడిన వస్తారని తెలుస్తున్నది.

రైల్వే నిర్వహణలో కార్మికులసహకారం

రైల్వే కార్మిక ఫెడరేషన్ కౌన్సిలు తీర్మానాలు

జమ్షెడ్‌పూర్, ఆగస్టు 1: రెండు రోజులుగా జరుగుతున్న భారత జాతీయ రైల్వే కార్మికుల ఫెడరేషన్ యొక్క జనరల్ కౌన్సిలు సమావేశం నిన్న ముగిసింది. సమావేశానికి హరిహరనాథ శాస్త్రి గారు అధ్యక్షతవహించిరి.

స్థానిక రైల్వే కార్మికుల సౌహార్దమును సహకారమును సాధించి దేశమొత్తంమీద రైల్వే పరిపాలనను అభివృద్ధి పరచుటకై ప్రభుత్వం ప్రాంతీయ ట్రిబ్యునల్స్‌ను నెలకొల్పవలెనని కోరుతూ జనరల్ కౌన్సిలు ఒక తీర్మానం చేసింది. ఫెడరేషను అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన శాంతిలాల్ సౌదాగారిస్థానే హరిహరనాథశాస్త్రి గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

రైల్వే కార్యాలయముల పరిసరములలో కార్మిక సంఘములను సమావేశములను జరుపుకో నివ్వవలసిందని కోరుతూ కౌన్సిలు మరొక తీర్మానం చేసెను. వయోవృద్ధులైన రైల్వే కార్మికుల తలిదండ్రులకు కూడా పొకధాన్యపుడిపో సౌకర్యాలు ఇవ్వడం మానివేసిరనీ కార్మికుల కుటుంబములలో శక్తి ఉడిగిపోయిన వృద్ధులకైనా ఈ సౌకర్యములను తిరిగి కలుగజేయవలసిందనీ కోరుతూ మరొక తీర్మానం చేయబడెను. కార్మికులు ఇళ్లు లేక అల్లాడిపోతున్నారనీ, ఈ కరువు తీర్చడంకోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున గృహ నిర్మాణం సాగించాలని ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేయడం అయినది. రైల్వే బోర్డు రాజాధ్యక్షుని తీర్పును ఇప్పటికీ నాంతం అమలు జరపక పోవడం శోచనీయమనీ, దీనిని సమగ్రంగా అమలు జరపడానికి ప్రభుత్వం తక్షణమే ప్రయత్నించవలెననీ, మరో తీర్మానం చేయబడెను. కార్మికుల పిల్లలకు విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయడం విషయమై కేంద్ర ప్రభుత్వ వేతననిర్ణయ సంఘం వారు చేసిన సూచనలను వెంటనే అమలు జరుపవలసిందనీ, కార్మికులు జీతం లేకుండా సెలవు ముచ్చుకోవలసి వచ్చినప్పుడు ఆ సెలవు రెండు నెలలకు మించితే గాని కాంపెన్సేటరీ అలవెన్సు ఇంటి అద్దె అలవెన్సులు మినహాయించ రాదని ఇంకొక తీర్మానం చేయబడెను.

రైల్వేకార్మికుల కోర్కెలు

జయప్రకాశ్‌కు రైల్వేశాఖ ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: జులై 24 వ తేదీ నాడు రైల్వేబోర్డువారిమీద కొన్ని ఆరోపణలుచేస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పాట్నాలో ఇచ్చిన ఉపన్యాసాన్ని ఖండిస్తూ నేడు భారతరైల్వేశాఖవారు ఒక ప్రకటన చేశారు.

రైల్వేబోర్డువారు కార్మికుల కోర్కెలకు తీర్పులేకపోయినారని, ఏ ఆశతో సమ్మె విరమించబడిందో, ఆ ఆశ కాస్తా వమ్మయిపోయిందని శ్రీ జయప్రకాశ్ ఆసందర్భంలో అన్నారు ప్రభుత్వం. వారు తమ ప్రకటనలో శ్రీ నారాయణ్ చేసిన ఆరోపణలు యథార్థములకు చాలా దూరంగా వున్నాయని ఈ ప్రకటనలో తెలియజేశారు

రైల్వే పనివాండ్ర తరఫున ఫెడరేషన్ వారు రైల్వేమంత్రి ముందుపెట్టిన 22 విచారణాంశములలోను 18 విచారించవలసిందిగా ఉత్తర్వులు జారీ అయి చాలాకాలమయిందని, ఇంకో మూడింటినిగురించి ఉత్తర్వులు జారీ అవడానికి సిద్ధంగా వున్నాయని ఈ ప్రకటనలో వుంది.

పర్మనెంటు ఉద్యోగులకు ఇస్తున్న విధంగానే సెలవు అవ్వి కెంపరరీ ఉద్యోగులకు కూడా ఇవ్వడానికి ఉత్తర్వులు త్వరలోనే జారీ అవుతున్నాయనీ గూడా ఈ ప్రకటనలో చెప్పడిచేశారు.

ఈ ప్రకటనలో ఇంకా ఈలావున్నది.

రైల్వేబోర్డువారు కేంద్ర వేతనసంఘం వారి సూచనలను అమలుజరపడంలో వచ్చే పొరపాట్లనూ విచారించడానికిగాను సమిష్టిసలహా సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటుచేశారు. వారు ప్రస్తుతం వాటిని గూర్చి విచారణ జరుపుతున్నారు. ఇంతకు ముందు ఒక మూడువారాలపాటు సమావేశమై పై సంఘంవారు వీటినిగూర్చి విచారణజరిపారు. తిరిగి ఈనెలలో 11 వ తేదీనాడు సమావేశమై వాటినిగూర్చి తిరిగి విచారణ జరుపుతారు

1948 ఆగస్టులో విజయవాడలో అఖిల భారత రైల్వేపనివాండ్ర ఫెడరేషన్ సమావేశమైనప్పుడు వారుకొన్ని కోర్కెలు బయటపెట్టారు. కరువుభత్యం విషయమైన కోర్కెగూడా అందులోవుంది. దాన్ని అట్టిపెట్టాలి. ఇదిగాక ఇంకో 20 కోర్కెలున్నాయి. వీటన్నింటిని పరిశీలించి తీర్చాం.

భీమవరం పురపాలక సంఘాధ్యక్ష పదవి

గంధం వెంకయ్

కేంద్రాధిపత్యప్రాంతాలలో ప్రత్యేక శాసనసభల స్థాపనకు నిర్ణయం

నూతన రాజ్యాంగంక్రింద పార్లమెంటుకు అధికారం

భారత రాజ్యాంగపరిషత్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: కేంద్రాధిపత్యంక్రింద, చీఫ్ కమిషనర్లద్వారాగాని, లెఫ్టినెంట్ గవర్నర్లద్వారాగాని ప్రస్తుతం పరిపాలించబడుతున్న ప్రాంతాలకు, నామినేట్ చేయటంద్వారాగాని, యెన్నికలద్వారాగాని, శాసనసభలను ఏర్పాటుచేయటానికి, పార్లమెంటుకు అధికారమిస్తూ, రాజ్యాంగ పరిషత్ సభవారు ఈ వేళ ఒక తీర్మానాన్ని అంగీకరించారు. ఒక గంటసేపు చర్చ జరిపిన మీదట ఈ తీర్మానాన్ని అంగీకరించారు.

అద్వయిజర్ల సంఘాన్ని యేర్పాటు చేయటానికీ, మంత్రివర్గాలను యేర్పాటు చేయటానికీకూడా ఈ తీర్మానం అధికారమిస్తున్నది. ఈవిషయంలో పార్లమెంటు, యేచట్టాన్ని చేసినా, దాన్ని, రాజ్యాంగ చట్టానికి సవరణగా తలంపవలసినపని లేదనీ అలా తలంచటంవల్ల లేనిపోని కాలయాపనలు జరగటానికి అవకాశ మేర్పడుతుందనీ నిర్ణయించారు.

ఈనాటిచర్చలు, ప్రధానంగా, ఢిల్లీ భవిష్యత్తుపాన్ని గురించి జరుగుతున్నయ్. ఢిల్లీ రాష్ట్రాన్నుంచి క్రొత్త ఢిల్లీని విడదీసి కేంద్రాధిపత్యంక్రింద వుంచాలనీ, తక్కిన ఢిల్లీ రాష్ట్రాన్నంతా తూర్పు పంజాబులో కలిపివేయాలనీ చాలామంది సభ్యులు ప్రసంగించారు. కేంద్రప్రభుత్వాధిపత్యం క్రిందవున్న ప్రాంతాలశాసన సభలను యేర్పాటుచేసే విషయంలో, ముసాయిదాలోని 213 నిబంధనను తొలగిస్తూ క్రొత్త నిబంధన చేర్చాలని, డా॥ అంబేద్కర్ గారు ప్రతిపాదించిన సవరణ మీద జరిగిన చర్చలో, పండిట్ టాకూర్ దాస్ భార్గవ ఇలా ప్రసంగించారు:

"క్రొత్త శాసనసభ లను నిర్మించటానికి పార్లమెంటుకు అధికార మివ్వటంవరకూ బాగానే వుంది; కాని అద్వయిజర్ల ప్రభుత్వాన్ని యేర్పాటుచేయటానికీ, ప్రజలకు ప్రాతినిధ్యంవహించని శాసనసభ లను నామినేట్ చేయటానికీమాత్రం పార్లమెంటుకు అధికారమివ్వటాన్ని నేనంగీకరించను." అన్నారు.

ఢిల్లీ భవిష్యత్తునుగురించిన చర్చ సందర్భంలో ఆయన ఇలాఅన్నారు.

అనాదిగా ఢిల్లీ తూర్పు పంజాబ్‌లోని హరియానా జిల్లాలోని భాగంగావుంది. దాన్ని తూర్పుపంజాబులోకలిపి తూర్పు పంజాబుకు పాతఢిల్లీని రాజధానిగా చేయటంన్యాయం. కొత్తఢిల్లీని పాతఢిల్లీ నుంచి విడదీసి కేంద్రాధిపత్యంక్రింద వుంచవచ్చును. అది సాధ్యంకాకపోయినట్లయితే ఢిల్లీరాష్ట్రానికి న్యాయమైన శాసనసభను యేర్పాటుచేసి, దాన్లో రాష్ట్రప్రజలకు బలమైన పలుకుబడివుండేటట్టుచూడాలి." అన్నారు. మహావీర్ త్యాగీ ప్రసంగించుకూ, ఇలాఅన్నారు.

"స్వరాజ్యంవచ్చినా ఇంకా ఈ బానిసలంకెలను అట్టిపెట్టాలని చూడటం మంచిదికాదు. ప్రాతినిధ్యం వహించటానికి ప్రజలకుగల ప్రాథమికహక్కును కూడా తొలగించివేయటం అన్యాయం. ఈ ప్రాంతాలప్రజలు స్థానికపరిపాలనలో ప్రాతినిధ్యం వహించటానికిగల హక్కును కాపాడటం రాజ్యాంగ పరిషత్‌విధి. ఢిల్లీ రాష్ట్రానికి సంబంధించినంతవరకూ దీన్ని తూర్పు పంజాబులో కలిపివేయాలి."

మోహన్‌లాల్ గౌతమ ఇలా అన్నారు: "ఢిల్లీని తూర్పు పంజాబులో చేర్చాలి. తూర్పు పంజాబ్ రాజకీయ జీవితమంతా వానా తారుమారుగానూ వుంది. రాజధాని సిమ్లాలో వుంది. మంత్రులు జలంధర్‌లో వున్నారు. విశ్వవిద్యాలయం అంబాలాలో వుంది. రాష్ట్రానికి యింకా శాశ్వత రాజధాని యేర్పడలేదు. ఢిల్లీరాష్ట్రంలోనుంచి క్రొత్త ఢిల్లీని విడదీసిన అనంతరం తక్కిన ప్రాంతాన్ని తూర్పు పంజాబుతో చేర్చాలి. దీంతో ఢిల్లీప్రజలకు రాష్ట్ర పరిపాలనలో అధికారం వహించటానికి అవకాశం కలుగుతుంది. ఇక, క్రొత్తఢిల్లీ, కేవలం ప్రభుత్వ కార్యకలాపాలకోసం నిర్మించబడ్డది; ఇక్కడవున్న భవనాలలో చాలా భాగం అన్నీ ప్రభుత్వానివే. ఇంకా ఇతర విదేశ రాయబార కార్యాలయాలు కూడా వున్నయ్. అందుచేత ఈ కేంద్ర రాజధాని కేంద్రాధిపత్యంక్రింద వుండటమే సమంజసం." అన్నారు.

రామనారాయణ్ సింగ్ (బీహార్) ఇలా అన్నారు. "ఢిల్లీ భవిష్యత్తును ఢిల్లీప్రజలే నిర్ణయించాలి. తూర్పు పంజాబ్ ప్రతినిధులుగాని, సంయుక్త రాష్ట్రాల ప్రతినిధులుగాని, చివరికి రాజ్యాంగ పరిషత్‌గాని యీ విషయమై యెట్టి నిర్ణయమూ చేయకూడదు. ఈ విషయంలో ఢిల్లీప్రజల నిర్ణయాన్ని సేకరించటం పరమ న్యాయం. ఢిల్లీ ప్రతినిధి దేశబంధు గుప్తగారు, ఢిల్లీ ప్రజల అభిప్రాయాన్ని తెలుపటానికి సరియైన వ్యక్తి. ఢిల్లీ పరిపాలనా రూపం తక్కిన ప్రాంతాలకన్నిటికీ ఆదర్శప్రాయంగా వుండటం అవసరం. ఇక్కడ సంపూర్ణమైన ప్రజాస్వామిక హక్కులు గల ప్రజాప్రభుత్వ మేర్పడాలి" అన్నారు.

ఇంతవరకు జరిగేటప్పటికి చర్చను ముగింపుచేయాలని ఒక సవరణ వచ్చింది గాని త్రోసివేయబడ్డది.

ఒరిస్సా ప్రతినిధి బి. దాస్‌గారు ఇలా అన్నారు. కేంద్రప్రభుత్వాలన్నవి బ్రిటిష్ ప్రభుత్వం నెలకొల్పిన ఇన్స్టిట్యూషనలు వాటి ఆవశ్యకత వ్యవస్థలు. ముందు ఇక అలాంటి ప్రాంతాలు వుండటానికి యెట్టి అవకాశమూ వుండకూడదు, అండమాను లూ, నికోబార్సు మొదలైన కీలక ప్రాంతాలు మినహా కేంద్రాధిపత్యం క్రింద మరే ఇతర ప్రాంతాలూ వుండకూడదు. ఢిల్లీని సంయుక్తరాష్ట్రాలలో కలపాలి. అక్కడి సంస్కృతికి అలహాబాదు, లక్నో నగరాల సంస్కృతికి ఐక్యతవున్నది. గాని తూర్పు పంజాబు ప్రాంతానికి ఢిల్లీకి సంబంధ మేమిటి. అజ్మీర్-మీర్వాడ్, పాంత్ పిప్లోడా యీ ప్రాంతాలు న్యాయంగా రాజస్థాన్‌లోని తూర్పును మైసూరు రాష్ట్రంలో చేర్చాలి.

పశ్చిమబెంగాలు ప్రతినిధి నజీరుద్దీన్ ఇలా అన్నారు: "ఢిల్లీని మూడుప్రాంతాలుగా విభజించాలి. యమునానది ఆవతలున్న గ్రామాలన్నిటినీ సంయుక్తరాష్ట్రాలలోకలపాలి. తక్కినగ్రామీణ ప్రాంతాలను తూర్పుపంజాబులో చేర్చాలి. ఇక క్రొత్త పాత ఢిల్లీనగరాల రెంటికికలిపి ఒక కార్పొరేషన్ పరిపాలన యేర్పాటు చేయాలి." అన్నారు.

చర్చ ఇలా ఒకగంటన్నర జరిగినపిదప చర్చను యిక్కడితో ముగింపుచేయవలసిందిగా రెండవతూరి సూచనవచ్చి, ముగింపుచేయబడ్డది. చర్చకు సమాధానమిస్తూ డాక్టర్ అంబేద్కర్ ఇలా అన్నారు.

"దేశబంధు గుప్తగారి సవరణనుసేకరించటానికి ఇప్పుడుపిల్లేదు పైగామరోవిషయం కూడా వుంది. అదనపు ప్రాతినిధ్యాల నిచ్చే విషయంలో ఈసభలో సుదీర్ఘంగా చర్చజరిగి, అలాంటిదికూడదని నిర్ణయించటంజరిగింది. అయితే యే ప్రాంతానికైనా, 67 వ నిబంధన వల్ల ఒక్క ప్రాతినిధ్య స్థానమైనా లభించనిస్థితిగలిగితే వాటివిషయంలో ప్రత్యేకమైనయేర్పాటు చేయవలసివుంటుంది. ఆ విషయమై చర్చ వచ్చినప్పుడు ఈ విషయాన్ని విచారించవచ్చును." అన్నారు.

డా॥ అంబేద్కర్ ప్రతిపాదించిన మూలసూత్రంలోనుండి "రాజ్యాంగంలో వ్యధా ఏమీ చెప్పబడియున్నప్పటికీ" అన్నపదములను తొలగించవలసిన ప్రా॥ శిబన్‌లాల్ సక్సేనా సూచించిన సవరణను సభవారు ఆమోదించిరి.

లాలాదేశబంధు గుప్తగారు తమ సవరణను ఉపసంహరించుకొనిరి. పి స్కుట ప్రా॥ సక్సేనాగారి సవరణతో సూత్రం ఆమోదింపబడెను.

కేంద్ర పరిపాలిత ప్రాంతములలో హైకోర్టులు నెలకొల్పడానికి అవకాశం ఇస్తూ 213 (ఎ) అనే ఒక క్రొత్తసూత్రం ఆమోదించబడెను. ఏ ప్రాంతమునకైనా ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటు చేయడానికి వీలులేని పక్షంలో పొరుగున ఉన్న ఏ ఇతర హైకోర్టులైనా ఆప్రాంతపు వ్యవహారాలను చూడడానికి పార్లమెంటు నియమించవచ్చును. అనికూడా ఆసూత్రంలో నిర్దేశింపబడెను. పార్లమెంటు వేళ ఏర్పాటు చేంతవరకు కూర్గు లెజిస్లేటివ్ కౌన్సిలు విధులు అధికారాలు యథాపూర్వకంగానే ఉండగలవనీ, అధ్యక్షుడు కూర్పు ఏదైనాచేస్తే తప్ప కూర్గు ఆదాయ వ్యయముల విషయంలో ఇప్పుడు ఉన్న ఏర్పాట్లే అమలుజరుగుతూ ఉండగలవనీ 213 వ సూత్రం చెబుతున్నది. ఈ సూత్రమును సభవారు ఆమోదించిరి.

రిపబ్లిక్ అధ్యక్షునికి విశేషాధికారాలు

(15 పేజీ తరువాయి)

రెండు మాసముల అవధిలోనూ రద్దుచేయబడకపోవ జరిగి, ఆ ప్రకటనకు ఆ సభ యొక్క ఆమోదం లేకపోయినట్లయితే, తిరిగి శాసనసభ యేర్పడి ప్రథమ సమావేశం జరిగిన నెలరోజులలోగా, ఈ ప్రకటన రద్దయిపోతుంది. ఆ ప్రకటన అలా రద్దుకాకపోతే వుండాలంటే యీ నెలరోజులలోపలా ఈ సభయొక్క ఆమోదాన్ని పొందవలసివుంటుంది.

ఈ అత్యవసర పరిస్థితుల ప్రకటన, యుద్ధప్రమాదమువల్లగాని, బయటనుంచి వచ్చే దండయాత్రలవల్లగాని, అంతర్యుద్ధాలమువల్లగాని; దేశరక్షణకు ప్రమాదం కలుగుతుందని తోచినప్పుడు, అట్టి ప్రమాదంతటస్థించకపూర్వమే చేయబడవచ్చును.

అధ్యక్షుడిప్రకటనకు మొదట 6 నెలలు గడువివ్వబడిందనీ, రచనా సంఘంవారు దానిని రెండు నెలలకు తగ్గించారని డా॥ అంబేద్కరు వివరించారు.

ఈ 275 వ అంశానికి హెచ్. వి. కామత్ 4 సవరణలు ప్రతిపాదించారు. మంత్రుల అనుమతిలేకుండా అధ్యక్షుడు ప్రకటన చేయరాదనీ, యథార్థంగా ప్రమాదస్థితి ఉంటేగాని అధ్యక్షుడికి అదనపు అధికారాలుండరాదనీ, లేనిచో అధ్యక్షుడు తన అధికారాలను దుర్వినియోగపరచి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయవచ్చుననీ ఆయన అన్నాడు.

ప్రా. షిబన్‌లాలు సక్సేనా ప్రతిపాదనను బలపరిచాడు. బ్రజేశ్వరీ ప్రసాదు అధ్యక్షుడి కింకా హెచ్చు అధికారాలుండాలన్నాడు.

కే. టీ. షా ఈ అంశాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, దేశక్షేమం వంకపెట్టి అధ్యక్షుడికి అంతులేని అధికారం ఇవ్వడం తగదనీ, రచనా సంఘంవారు కేంద్రానికి మతిమించిన అధికారం ఇచ్చేధోరణి కనబరుస్తున్నారనీ, 1942 లో అశాంతి వంకపెట్టి ఇలాగే అంతులేని అర్డినెన్సులు అమలుచేశారనీ, పూర్వ ప్రభువులకూ ఇప్పటిప్రభువులకూ రంగులోతప్ప తేడా లేకపోతే స్వరాజ్యం రామరాజ్యమని వాగ్దానాలు చేయడం తప్పనీ అన్నాడు.

పంజాబ్రావుదేశముఖు కామతు సవరణను బలపరుస్తూ, అధ్యక్షుడు ఎన్నికలలో ప్రతిపక్షులను బలహీన పరచడానికి తన అధికారాలను దుర్వినియోగ పరచవచ్చునని సూచించాడు. కాజీ కరీముద్దీను కూడా ఈ ధోరణిలోనే మాట్లాడాడు.

కాజీరుద్దీను అహమ్మదు అంబేద్కరు సవరణను బలపరిచాడు. మహావీర్ త్యాగీ, జగత్ నారాయణలాల్ గార్లు కూడా సవరణను బలపరచారు.

అంబేద్కరు ప్రతిపాదనను బలపరుస్తూ టి. టి. కృష్ణమాచారి ఈ విధంగా చెప్పాడు: ఈ అంశంకింద కేంద్రంగాని, అధ్యక్షుడుగాని అధికమైన అధికారాలు దుర్వినియోగపరచి ప్రజాస్వామిక ప్రమాదం కల్పించే భయంలేదు. 1935 రాజ్యాంగచట్టంలోని అధికారాలకూ ఈ అధికారాలకూ చాలా వ్యత్యాసం ఉన్నది. ప్రమాదపరిస్థితి ఏర్పడ్డప్పుడు అదనపు హక్కులులేకుండా ఎవరూ పరిపాలన సాగించలేరు. అమెరికా అధ్యక్షుడికీ, ఫ్రాన్సు అధ్యక్షుడికీ, బ్రిటిషురాజుకూ కూడా ప్రమాదపరిస్థితి ప్రకటించే అధికారాలున్నవి దీనివల్ల ప్రజల హక్కులకు ప్రమాదంలేదు. ప్రజల ఆదరానికి పాత్రంగాని ప్రభుత్వం ఎట్లాగూ నిలవలేదు.

అన్ని సవరణలూ వీగిపోయి అంబేద్కరు ప్రతిపాదన ఆమోదించబడింది. రేపు ఉదయం 9 కి సభ వాయిదాపడింది.

వ్యవసాయ కూలీల ఆర్థికస్థితి పరిశీలన

2 వేల ముఖ్యగ్రామాల్లో జరుపుటకు ప్రభుత్వ సంకల్పం

హైద్రాబాదు, ఆగస్టు 1: వ్యవసాయ కూలీలకు గిట్టే కూలినిగూర్చి, వారి ఆదాయమునుగూర్చి పరిపూర్ణ లెక్కలను సేకరించే నిమిత్తం, దేశమంతటా 2000 ముఖ్యమైన గ్రామాలలో పరిశీలనలు జరుపవలెనని భారతప్రభుత్వము రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలతో సంప్రదించినమీదట నిశ్చయించిందని కేంద్ర కార్మికశాఖ డిప్యూటీ కార్యదర్శి పదాశివప్రసాద్ ఇవ్వాళ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇటువంటి పరిశీలన ఆసియాలో ఇదివరకెక్కడా జరిగియుండలేదనీ, దీనివలన వ్యవసాయకూలీల జీవన పరిస్థితులను అభివృద్ధిచేయటానికి తగిన మార్గాలు లభ్యమౌతాయనీ ఆయన విశ్వసించారు.

సంస్థాన ప్రభుత్వపు కార్మిక, ఆర్థిక, రెవిన్యూ శాఖలవారితో ఈ స్కీమును గూర్చి మాట్లాడుటకు పదాశివప్రసాద్ గారు గత 27వ తేదీన ఇచ్చటికి విచ్చేశారు.

1941 సం॥ లెక్కలప్రకారం హైద్రాబాదు సంస్థానంలో 24 లక్షలమంది వ్యవసాయకార్మికులున్నారనీ, కనుక వీరందరి జీవన పరిస్థితులనుగూర్చి ఖచ్చితమైన లెక్కలను తయారు చెయ్యటం అత్యావసరమనీ, సంస్థానంలోని 100 ముఖ్యగ్రామాల్లో ఈ పరిశీలన అతి త్వరలో ప్రారంభింపబడుతుందనీ ప్రసాద్ గారు తెలియజేశారు.

పరిశీలనలో అధికారులకు ప్రజలతోడ్పడేటందుకు వీలుగా గ్రామాలలో గ్రామ పునర్నిర్మాణ స్కీములకు ప్రజేశ్టెట్టవలెనని సంస్థానప్రభుత్వము ఆలోచిస్తున్నట్లుకూడ ఆయన చెల్లడించారు. ఈ పరిశీలన పనిమీద తాను 8 రాష్ట్రములను, మైసూరు సంస్థానాన్ని దర్శించానని ఆయన అన్నారు.

ఇండొనీషియా భావి రాజ్యాంగం

(1 వ పేజీ తరువాయి)

యానికి దారితీస్తుందని జనరలు హట్టా చెప్పాడు. ఫెడరలిస్టులకు రిపబ్లికనులపై గల ద్వేషభావం జోగ్జకర్తా సమావేశంలోనే తొలగిపోయిందని సుల్తాను హమీదు చెప్పాడు.

రిపబ్లికువారి తెలుపు, ఎరుపు వర్ణంగల జెండాయున్నూ, రిపబ్లికువారి జాతీయ గీతమున్నూ భావి ఇండొనీషియా సంయుక్త రాష్ట్రాలకు ఉపయోగపడాలనిన్నీ, ఇండొనీషియా భావి జాతీయ భాషగా ఉండాలనీ సమావేశంలో ఆమోదించ బడింది.

డచ్చివారున్నూ, రిపబ్లికువారున్నూ ఇండొనీషియా సంయుక్తరాష్ట్ర స్వాతంత్ర్యాన్ని గుర్తించాలనితీర్మానించబడింది.

సమావేశ పర్యవసానం ఆధారంచేసుకొని తాత్కాలిక రాజ్యాంగం రచించడానికి రిపబ్లికను, ఫెడరలిస్టు ప్రతినిధి వర్గాలతోకూడిన సంఘం ఏర్పాటుచేయ నిర్ణయించబడింది.

రచనానంతరం రాజ్యాంగం పాడి సంతకాలకొరకు హేగ్‌లోని ప్రతినిధి వర్గాలకున్నూ, అనంతరం ఫెడరలు సంస్థానాల ప్రభుత్వాలకున్నూ పంపబడి తిరిగి పూర్తి సంతకాలకొరకు హేగ్‌లోని ప్రతినిధివర్గాలకు చేరుతుందట.

రిపబ్లికు, ఫెడరలిస్టు ప్రతినిధులు ఐక్య ఇండొనీషియా అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలని సమావేశంలో తీర్మానం జరిగింది.

అధ్యక్షుడు ఫెడరలు సంస్థానాల ప్రతినిధులతో ఆలోచించి, ముగ్గురిని నియోగిస్తాడు. వీరు ముగ్గురున్నూ కలిసి మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేస్తారు.

మంత్రివర్గంలో రక్షణ, విదేశ వ్యవహార, దేశ వ్యవహార, ఆర్థిక, భద్రతా శాఖల మంత్రులు ప్రధానితోపాటు కలిసి ప్రత్యేకవర్గంగా పనిచేస్తారు.

అధ్యక్షుడు ఎన్నుకోబడి, మంత్రివర్గ నియామకం జరగగానే ఐక్య ఇండొనీషియా రిపబ్లికు స్వాతంత్ర్యం అందుకొనడానికి సిద్ధంగా వుంటుంది.

అధ్యక్షుని ఎన్నిక ఎప్పుడు జరగేదీ సమావేశంలో సూచించబడలేదు. పెనే టున్నూ, ప్రజా సమాలోచన సంఘమున్నూ సాధ్యమైనంత త్వరలో ఏర్పడాలని తీర్మానం జరిగింది.

ఏర్పడనున్న సమాఖ్యలో చెదర్లాండ్సు కున్నూ ఐక్య ఇండొనీషియా రిపబ్లికుకున్నూ వుండవలసిన సంబంధం గురించి చర్చ జరిగి అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదరిందట ఈ చర్చలే హేగ్ వద్ద కొనసాగుతవట.

ఇండొనీషియా (డచ్చివారి తూర్పు దీవులు) ఆస్తి అప్పులను ఐక్య ఇండొనీషియా రిపబ్లికు పుచ్చుకోవాలని తీర్మానం జరిగింది.

ఐక్య ఇండొనీషియా రిపబ్లికు సైనిక శాఖలన్నిటికీ అధ్యక్షుడే సర్వసేనానిగా ఉంటాడు. మూడు ప్రత్యేక శాఖలకూ ఇండొనీషియనులు నాయకులుగా ఉంటారు. ఇండొనీషియా పౌరసత్వం పొందితే విదేశీయులు కూడా నియోగించబడవచ్చు.

ఇండొనీషియాను డచ్చివేనలు ఎప్పుడు ఏవిధంగా ఖాళీ చేసేదీ హేగ్ సమావేశంలో నిర్ణయమవుతుంది

స్వాతంత్ర్యం సిద్ధించిన పంచవర్షంలోగా రహస్యబాలటు పద్ధతితోకూడిన స్వేచ్ఛా ఎన్నికలద్వారా రాజ్యాంగ పరిషత్తు ఎన్నుకోబడాలి.

రాష్ట్ర ఆహారమంత్రుల నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

కాహారోత్పత్తి ఫలితముగా నూటికి 60 వంతు హెచ్చు ప్రొక్యూర్మెంటు చేయవలెను.

ప్రొక్యూర్మెంటు పథకములో ఆయా రాష్ట్రములు సంస్థానములు తమ నిర్ణీత ధాన్య మొత్తమును వసూలు పర్చవలెను. కంట్రోలు ధరకు విశేషంగా మించి రాష్ట్రాలున్ను సంస్థానాలున్ను పోటీ చేయరాదు. ఇట్టి ధరల పోటీ లేకుండా చేయుటకై ప్రవీణుల కమిటీ ఒకటి నియమింపబడవలెను. ఆయా రాష్ట్రములలోని ఆహార ధాన్యాల సప్లయిలను జాగ్రత్తగా కంట్రోలు చేయుటకు యీ ప్రవీణుల కమిటీ తోడ్పడవలెను.

బియ్యం పాలిష్ చెయ్యడం పూర్తిగా నిషేధించవలెను. అందువల్ల ఆహారధాన్యములోని పత్తువను పోకుండా చేయడమగును. బియ్యపు దిగుమతుల పరిమితికూడా అందువల్లనే తగ్గిపోగలదు. పై ఊకను మాత్రం తీసివేయవలెను. హల్లరులో మాత్రమే ఆడించవలెను. ఈ బియ్యం ఉత్పత్తిఅయ్యేడి బియ్యం వినియోగింపబడెడి ప్రాంతాలలో బియ్యం పాలిష్ చేయబడకుండా చూచుటకై ఒక ప్రవీణుడు ఆయాప్రాంతములందు పర్యటన చేయవలెను.

రేమనుకార్డుగల ఆసామి తనకు కావలసిన ఆహారధాన్యమును బియ్యంగానేగాక యింకా ఏ యితర ధాన్యంగానైనను తీసికొనుటకు వీలుగా రేమనింగు రూల్సును సవరించవలెను.

బియ్యం తినే ప్రాంతాలలో బియ్యం కంటె జొన్నలు గోధుమలు తినుటకు అవకాశమీయవలెను. రేమనుకార్డులోని బియ్యం తగ్గించవచ్చును.

బియ్యం, ఖర్చు తగ్గించవీలుకేమాయ ఆయాప్రాంతాల బియ్యం ఖర్చును పరిశీలించవలెను. గోధుమలు తినే ప్రాంతావారి బియ్యం ఖర్చును చాలా కనిష్ఠ ప్రమాణములోనికి తీసికొని రావలెను.

ప్రజల ఆహారధాన్యాల ఖర్చులో చాలా మితవ్యయం చేయునట్లుగా ఆహార నిగ్రహ పద్ధతులను అమలుపరచు విషయములో ఆయారాష్ట్రముల ఆహారమంత్రులు యీ సభలో తెలియచేసిన విషయములను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వమే కొన్ని నిబంధనను తయారుచేయవలెను.

విదేశాలనుండి లేవులలో దిగుమతి చేయబడుచున్న ధాన్యములు కొంతే. అధ్వాన్న స్థితిలోనే దిగుమతియై వచ్చెడివి, ఆ ధాన్యాలు ఇంకా చెడిపోకుండునట్లుగా కొంత ప్రతిక్రియ చేయవలెను. ఆ ధాన్యాలను సరిగా తూచవలెను. ధాన్యం దిగుమతియైనయెడల, ఒక స్థిర ప్రమాణంగల బస్తాల లెక్కరూపములో వుండవలెను.

ధాన్యమును అవర్ణములయిన గిడ్డంగులలో నిల్వయుండుటవల్ల ధాన్యము నష్టమగుచున్నది కనుక, ధాన్యం నిల్వచేయుటకైన మంచి గిడ్డంగులను నిర్మించవలెను. అట్టి గిడ్డంగుల నిర్మాణముకై సిమెంటు, ఉక్కు విరివిగా సప్లయి చేయవలెను. ధాన్యంలో మేలైన రకములను తయారు చేయుటకు ప్రభుత్వము అమలు జరుపుతున్న చర్యలను గూర్చి ప్రచారం చేయుటకై ప్రచురణ శాఖ యొకటి ఏర్పాటు కావలెను.

అరటిపండ్లను, గెనుసుగడ్డలను, కర్రపెండలమును ఎక్కువగా ఉపయోగించి అనుబంధ ఆహారద్రవ్యములుగా ప్రజలు ఉపయోగించునట్లుగా చేయుటలో ఎంతవరకు పని జరిగెనో అనుబంధాహార ద్రవ్య కమిటీ పైకు చెయ్యమను అగు శ్రీ శ్రీరాం గారు సభలో వివరించిరి.

భారీయెత్తున అమెరికాలో ఆటంబాంబుల నిర్మాణం

అణుశక్తి కమిషన్ ప్రకటన

వాషింగ్టన్, జులై 31: ప్రస్తుతం అమెరికాలో ఆటంబాంబులు భారీఎత్తున తయారవుతున్నట్లు అమెరికా అణుశక్తి కమిషన్ వారు నేడు ప్రకటించారు.

బాంబులతోపమున్నూ, ఇంకా ఇతర ప్రయోజనాలతోపమున్నూ వినియోగించే నిమిత్తంప్లాటినంఉత్పత్తి యంత్రములు ఇప్పుడు బాగా ఉత్పత్తి చేయబడుతున్నాయని, అమెరికా వీటిని చెల్జియంకాంగో, కెనడాల నుంచి తెప్పించుకుంటున్నదనికూడ వీరు ఈ ప్రకటనలో తెలియజేశారు.

అణుశక్తిద్వారా బాంబులను నిర్మించడమే కాకుండా అమెరికా ఇంకా ఇతరంగా దీనిని ఉపయోగించే పరిశోధనలు జరుగుతున్నాయని, ముఖ్యంగారాచపుళ్ళ వైద్యం విషయంలో దీనిని ఉపయోగం ఎక్కువగావున్నదనికూడా కమిషన్ వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

విచారణ సంఘాలను నియమించాలి

బల్గేరియా రుమేనియా హంగరీలకు బ్రిటన్ అమెరికాల సందేశం

వాషింగ్టన్, ఆగస్టు 1: సంధి ఒడంబడిక ఉల్లంఘనలను విచారించడానికి త్రైపాక్షిక విచారణ సంఘములను నెలకొల్పవలసిందని కోరుతూ బల్గేరియా, రుమేనియా, హంగరీ ప్రభుత్వములకు అమెరికా బ్రిటన్‌లు ఈవేళ సందేశములు పంపినవి. సంధి ఒడంబడికలలో పూర్వహక్కుల గురించి పొందుపరచబడిన నిబంధనను పైకెత్తిన 8 దేశాలు ఉల్లంఘించినవని అమెరికా బ్రిటన్లు ఆరోపించినవి.

రామపాదసాగర్ ప్రాజక్టు

ప్రత్యామ్నాయ ప్రణాళిక పరిశీలన

మదరాసు, ఆగస్టు 1: రామపాదసాగర్ ప్రాజక్టుకు పరికరముల వినియోగము తక్కువచేసి తద్వారా నిర్మాణ ఖర్చులను తగ్గించు ప్రత్యామ్నాయ ప్రణాళిక పరిశీల నిరమించబడలేదని మదరాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలం తెలిపిరి. శ్రీ భక్తవత్సలం నేటి సాయంత్రం ఢిల్లీనుండి తిరిగివచ్చిరి.

ఈ చవకడిజైనుల పరిశీలన బాధ్యత ఇండియా ప్రభుత్వ ఇంజనీరింగు సలహాదారుడు శ్రీ ఎ. యన్. ఖోస్లాకు అప్పగించబడినది. శ్రీ ఖోస్లా దేశాంతరంలో వుండుట వలన ఈ విషయమై మాట్లాడుటకు వీలు లేక పోయిందని వారు తిరిగి వచ్చిన అనంతరం సాధ్యమైనంత త్వరలో ఈ విషయమై చర్చించ గలమని మంత్రిగారు చెప్పిరి.

చైనానుండి అమెరికా రాయబారి ప్రయాణం

వాషింగ్టన్, ఆగస్టు 1: అమెరికా రాయబారి లైటన్‌స్టూవార్ట్ అమెరికా విదేశాంగశాఖతో సంప్రతింపులకై రేపు చైనానుండి బయలుదేరి వస్తున్నాడని స్టేట్ డిపార్టుమెంటు అధికారిత్వా ప్రకటించింది.

రత్నీని చూడడానికి రాబర్ట్సుకు అనుమతి నిరాకరణ

హైద్రాబాదు, ఆగస్టు 2: కాశీం రత్నీని విచారించు ప్రత్యేక న్యాయ విచారణ సంఘంవారు నేటి ఉదయం రహస్య సమావేశం జరిపినప్పుడు, పోలీసు ఖాకీ వాత్యకేసులో మొదటి ముద్దాయి అయిన కాశీంరత్నీని చూడటానికి అనుమతించవలసిందని లండన్ బారిస్టరు రాబర్ట్సు, ఆతని జూనియర్ లెక్ పెట్టుకొన్న దరఖాస్తును పరిశీలించి, త్రోసివేశారు.

రత్నీని చూడటానికి అనుమతించాల్సిందని రాబర్ట్సు, లెక్ న్యాయవిచారణ సంఘానికి నిన్న అర్జీ పెట్టుకొన్నారు. ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న కాశీంరత్నీ భార్య, బేగంరత్నీ తన భర్త తరపున వాదించవలసిందిగా తమనుకోరిందని రాబర్ట్సు లెక్ తమ అర్జీలో తెలియజేశారు. ఇంతేకాక తాను సంస్థానంలో ప్రాక్టీసు చేయు న్యాయవాదులుగా సభ్యత్వం పొందటానికి హైకోర్టుకు అర్జీ పెట్టుకోబోతున్నామని కూడ వారు ప్రత్యేక న్యాయవిచారణ సంఘానికి తెలియజేశారు. తమ అర్జీ విచారింపబడే యెడల ఇండియా క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 4 (1) (R) సెక్షనుకింద ఈ విచారణసంఘంలో పనిచేయటానికి అనుమతించాల్సిందని, విచారణసంఘానికి దరఖాస్తు పెట్టుకొంటామని వారు స్పష్టం చేశారు.

ప్రత్యేక న్యాయవిచారణ సంఘంవారు రత్నీని చూడటానికి అనుమతించాల్సిందని రాబర్ట్సు, లెక్ పెట్టుకొన్న దరఖాస్తును త్రోసివేస్తూ, వారు హైద్రాబాద్ హైకోర్టు న్యాయవాదులుగా చేరే విషయంలో, అర్జీ పెట్టుకొంటానికి రత్నీని కలుసుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. రత్నీ డిఫెన్సు కౌన్సిలు కావటానికి మూడు రత్నీతో సంప్రదించాలనేది ఒక మరుకుకాదని వారికి తెలియజేయబడింది. హైద్రాబాద్‌లోనున్న నిబంధనల ప్రకారం, హైకోర్టు న్యాయవాదులవటానికి హైకోర్టు అనుమతి పొందటం మాత్రమే అవసరమని విచారణ సంఘం వారు వక్కాణించారు.

తరవాతలోలేక తనతరపున రాబర్ట్సు తరపున హైకోర్టులో యిటువంటిదరఖాస్తునే ఇంగ్లీషులోవ్రాసి దాఖలుచేశాడు. ఇది హైద్రాబాద్ హైకోర్టునిబంధనలకనుగుణంగాలేదనీ, ఇటువంటిదరఖాస్తులు కోర్టుభాషైన ఉర్దూలోనే ఉండాలనీ ఆతనికి తెలియజేయబడింది. హైద్రాబాద్ న్యాయవాదుల చట్టంప్రకారం న్యాయవాది సభ్యత్వంకొరకు పెట్టుకొనే దరఖాస్తులతోపాటు 'అఫిడవిట్' మరికొన్ని సర్టిఫికేట్లు దాఖలు చేయవలసిఉన్నది. హైద్రాబాద్‌లో కోర్టుభాష ఉర్దూఅటంచేత, న్యాయవాది సభ్యత్వం కోరువారందరు ఉర్దూభాష చేర్చివ్రాయడం ఉండాలని యీచట్టం నిర్బంధిస్తున్నది. రాబర్ట్సు, లెక్‌ల దరఖాస్తులను ప్రధాన న్యాయమూర్తి, న్యాయశాఖ నిర్వహణాధికారి పరిశీలిస్తారని న్యాయవాదివర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అవసరమైతే, ప్రధానన్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులందరును సమావేశపరచి దరఖాస్తులను విచారించిన అనంతరం ఉత్తరువులు జారీచేయునని తెలుస్తున్నది.

భవిష్యత్ యుద్ధాలలో సమస్త ప్రపంచ వినాశన ప్రమాదం

బ్రిటిష్

సర్వదేశ సైన్య పరిగణనం

సమితి ఆయుధ సంఘంలో ఫ్రెంచి ప్రతిపాదనా మోదం

లేక్‌సక్సెసు, ఆగస్టు 1: ఆటం బాంబులు మినహా తక్కిన ఆయుధాలు, సైన్యాలు ఏకరూపానికి ఎంత ఎంత వున్నాయో లెక్కలు తేల్చవలసిందని ఫ్రెంచి షారు తెచ్చిన ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితి శాంతి ఆయుధాల సంఘం ఆమోదించింది.

ఈప్రతిపాదనకు అనుకూలంగా ఓటిట్లున్నూ, ప్రతికూలంగా 3 ఓట్లు న్నూ వచ్చాయి. ఈజిప్టు, రష్యా, యుక్రైను ఓటింగుకు తిరస్కరించాయి.

ఈప్రతిపాదనలో ఇంకో కొత్త అంశం గూడావుంది. ఆయా దేశాల సైన్యాలను, ఆయుధాలను పరిశీలించి మన్నన్నా ధానం పడే నిమిత్తం ఒక పరిశీలన సంఘాన్ని ఏర్పాటుచేయాలని, ఈ సంఘ నిర్మాణాన్ని, కార్యక్రమాన్ని వీటో చేసే అధికారం ఎవరికీ వుండరాదని ఈ అంశం చేర్కొంటున్నది.

ప్రస్తుతం ఈకమిటీ ఆమోదించ ఈ ప్రతిపాదన అనులలోకి రావాలంటే భద్రతాసంఘం దీన్ని ఆమోదించాలి భద్రతాసంఘంలో రష్యా దీన్ని తప్పకుండా వీటోచేస్తుందని అంతా అనుకుంటున్నారు.

బ్రిటన్‌కు ఇరాక్ ప్రధాని రాక

లండను, ఆగస్టు 1: ఇరాక్ ప్రధాని జనరల్ నూరీ ఎస్. సయ్యద్ పాషా రేపు బ్రిటన్‌కు విమానంలో వస్తున్నాడనీ, ఇక్కడ 15 రోజులపాటు ఉండి బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్‌తో సంభాషణలు జరుపుతాడనీ విదేశాంగ శాఖా ప్రతినిధి ఒకరు నేడు తెలిపుతేశారు.

బ్రిటన్‌కు, ఇరాక్‌కు సంబంధించిన సమస్యలను వారు చర్చిస్తారని, అయితే ఆసమస్యలేమిటో తాను చెప్ప వీలులేదని కూడా ఆప్రతినిధి అన్నారు.

అట్లాంటిక్ ఒడంబడిక నిర్వహణ

ఇటలీ, లక్సెంబర్గ్, అమెరికాల ఒప్పందం

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 1: అట్లాంటిక్ ఒడంబడికను అమలుజరిపే వ్యవస్థ నొకదానిని ఏర్పరిచే విషయమై అమెరికన్ సైనికాధికారులు నేటిఉదయం మూడు స్కాండినేవియా దేశాలు, ఇటలీ, లక్సెంబర్గ్‌ల ప్రతినిధులతో చర్చలు జరిపి ఒక సమాధానానికి వచ్చారని అమెరికన్ కాంటాదగాధిపతి ఎడ్మిరల్ బూయాడెన్‌ఫీల్డ్ నేడుప్రకటించాడు. ఈ దేశాలకు అమెరికా చేసే సహాయం విషయమైమాత్రం చర్చలు జరగలేదని ఆయన అన్నాడు.

ప్రపంచాభివృద్ధికి ప్రత్యేక నిధి

అమెరికా దుర్వ్యయాన్ని ఖండిస్తూ హెన్రీవాలెస్ ప్రకటన

న్యూయార్కు, జూలై 31: "విదేశాలలో ఆయుధాలు పెంచటానికి మనం, యెంతో ధనం దుర్వ్యయంచేస్తున్నాం. ఈ ఏకపక్ష విధానం అవలంబించి డబ్బు పాడుచేయుటకంటే విస్తృతవిధానం అవలంబించి ప్రపంచాభివృద్ధినిధిని యేర్పాటుచేయుట చాలా మంచిది" అని ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు హెన్రీవాలెస్ ఈవారం ఒక రేడియో ప్రసంగం చేశారు.

ఆయన్ని మనం బాగుచేసుకోవాలని గాని, ప్రపంచానికి సాయపడాలనిగాని, మనకు హృదయపూర్వకమైన అభిప్రాయం వున్నట్లయితే, అమెరికా యీ విధానాన్ని అవలంబించి తీరాలి. ఈ పూర్తిన విధానాన్ని అమలు జరపటాన్ని గాను, సంతృప్తిపరానికి ఒక 500 కోట్ల డాలర్లు యేటేటా పది సంవత్సరాలపాటు ఖర్చు చేస్తే సరిపోతుందని, కొన్ని సంవత్సరాల క్రితమే చెప్పాను. వాటినుంచీ నేటి వరకూ, ఇంతకంటే యెంతో మొత్తాన్ని ఖర్చుచేశాం. పర్యవసానంగా ప్రపంచ ప్రమాదాన్ని మాత్రం నిర్మించగలిగాం." అన్నారు.

చెన్నపట్నం ఆగస్టు 2: చుంత్రివర్తత్యావర పరస్పరవేళం పూనాపాటి కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను నేడు జరిగిన రాష్ట్రానికి, కేంద్రానికి ఉండే సంబంధాల గూర్చి జరుగు నిర్ణయాలు గావింపబడినవని ప్రచార మంత్రి చెప్పారు.

గ్రీక్ అంతర్యుద్ధంలో అమెరికా సహాయం ఫలిస్తున్న సూచనలు

ప్రజాప్రతినిధిసభకు ట్రూమన్‌సభాపతి నివేదనం

వాషింగ్టన్, ఆగస్టు 1: అమెరికా చేసిన సహాయంతో గ్రీకుప్రభుత్వం కమ్యూనిస్టులతో జరుపుతున్న అంతర్యుద్ధం విజయాలను సాధిస్తూ ముందుకుపోతున్నదని ట్రూమన్‌సభాపతి అమెరికన్ ప్రజాప్రతినిధిసభలో పెల్లడించారు.

గ్రీకు అంతర్యుద్ధంలో అనుకూలపరిణామం ఏర్పడడానికి కారణాలనువివరిస్తూ ఇందుకు గ్రీకునాయకత్వం బలపడటమున్నూ, అమెరికా చేస్తున్న సహాయమున్నూ, కొలల తరబడి గ్రీక్ సైనికులు పొందిన శిక్షణయున్నూ, గ్రీక్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేయడంలో చూపుతున్న కృతనిశ్చయబుద్ధి, సంకల్పము, ఔదార్యమున్నూ ముఖ్యమైనవని ఆయన అన్నారు.

ఇట్లాఅని గ్రీక్‌గెరిల్లాలు బలహీనమైపోయినట్లు చెప్పేందుకు వీలులేదని ఆయన స్పష్టంచేశారు. అల్బేనియా, బల్గేరియాల నుండి లభిస్తున్న సహాయంతో వారుఇంకా రాత్రనిపట్టుతోనే పోరాటంసాగిస్తున్నారని ట్రూమన్ అంగీకరించారు. పోతే, గ్రీక్ ప్రభుత్వానికి ఒక్క అమెరికానుంచి తప్ప మరేదేశంనుంచీ సహాయంలభించడం లేదని ఆయనఅన్నారు.

గ్రీక్‌గెరిల్లా బలాలను, ఈయుద్ధంలో వారు పొందిన నష్టాలను వివరిస్తూ మార్చి 31 నాటికి వారిబలం 19,830 దాకా వున్నదని, ఇది గతసంవత్సరంకన్నా దాదాపు 7 వేలు తగ్గిందని అన్నారు. 1946 జూన్ నుండి 1949 మార్చివరకు గ్రీక్‌గెరిల్లాలో చచ్చినవారుగాని, పట్టుబడ్డవారుగాని, లొంగిపోయినవారుగాని మొత్తం 70,028 మంది వుంటారని ఆయన చెల్లడిచేశారు. గ్రీకుప్రభుత్వం ఇదేకాలంలో 37,934 మందిని కోల్పోయింది.

ప్రస్తుతం గ్రీక్‌గెరిల్లాలు ఎక్కడపడితే అక్కడ లొంగుబాటు చూపుతున్నారని ఆయనచెప్పారు. గ్రీక్‌గెరిల్లాల బాధలు పడలేక పారిపచ్చిన గ్రామస్థులకు ఆయుధాలను ఇచ్చి వారిమీదకు వుసికొల్పడం గూడా జరుగుచున్నదని, ఇది మంచి ఫలితాలనుఇస్తున్నదని గూడా ఆయన అన్నారు.

బర్మాప్రభుత్వ విజయములు

రంగూన్, ఆగస్టు 1: బర్మన్ ప్రభుత్వ సేనలు ఐరావతీనదిమీద నున్న ముఖ్యమైన వైల్వేజంక్షను హెన్జాడాను తిరిగి ఆక్రమించుకొనిరని నేటి ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. ఈ పట్టణము రంగూనుకు వాయవ్యదిక్కున 80 మైళ్ళదూరములో నున్నది.

హెన్జాడాదక్షిణమున పేపాన్ జిల్లాలో బర్మిస్ నాకాదళమునకు జెందిన ఫిరంగి బోట్లు తిరుగుబాటుదార్ల స్థావరములపై అగ్నివర్షము కురిపించి, వారికి విశేషజన నష్టము కలుగచేసిరి. మాండలే ఉత్తరమున ఉత్తరబర్మా జిల్లాయగు హ్యాజేలో స్వల్ప సంఘర్షణలుజరిగినవని ప్రకటన తెలిపెను.

ఈజిప్టులో సైనిక శాసనం రద్దుకు ఒత్తిడి

కైరో, ఆగస్టు 1: ఈ జిప్టులో సైనిక శాసనాన్ని తక్షణమే రద్దుచేసి, రాజకీయ నిర్బంధితుల నందర్నీ విడుదల చేయాలని నేడు ఈజిప్షియన్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు మక్రమ్ పాషా ఒక ప్రతిపాదనచేయగా తీవ్రమైన చర్చ చెలరేగింది. ప్రతిపాదనను ఓటుకుపెట్టగా, దానిని వాయిదా వేయవలెనని అధిక సంఖ్యాకులు తీర్మానించారు.

కాన్స్టిట్యూషనల్ శిబిరాలలో 20 వేల పైచిలుకు నిర్బంధితులున్న మాట నిజమేనా అని ప్రతిపక్ష సభ్యుడొకడడగగా ప్రధాని నిక్రిపాషా దాని నతిశయోక్తి అని ఖండించెను,

ప్రధాని నిక్రిపాషా ఇవ్వాళ శాసనసభకు తన నూతన ప్రభుత్వమును పరిచయంచేస్తూ "ఈజిప్టునుంచి పరదేశీయుల సైన్యాలన్నిటినీ వెళ్ళగొట్టడానికి, సైలు నదీలోయ ఐక్యతను రక్షించటానికి శతవందన లేక పాటుపడతామని" వాగ్దానం చేశాడు. అంతేకాకుండా దేశంలో శాంతి భద్రతలనుకూడా నెలకొల్పుతామనిఆయన చెప్పాడు.

మూడీ స్వదేశప్రయాణం

లాహోరు, ఆగస్టు 2 పశ్చిమపంజాబు గవర్నర్ పదవికి రాజీనామా ఇచ్చిన సర్ ఫ్రాన్సిస్ మూడీ ఈఉదయం కరాచీకి బయల్దేరి అక్కడనుండి దక్షిణాఫ్రికాకు వెళ్ళి కొన్నిరోజులుండి బ్రిటను చేరతారు. పశ్చిమ పంజాబు కొత్త గవర్నర్ అబ్దుర్ రాబ్ నిస్తార్ ఈ ఉదయమే లైలులో లాహోరుకు ప్రయాణమైనట్నారు.

పశ్చిమ యూరప్‌లో అమెరికన్ సైన్యాల పాత్ర

జర్మనీలో రహస్య సమాలోచనలు

హెడెల్‌బర్గ్, ఆగస్టు 1: అట్లాంటిక్ ఒడంబడిక ననుసరించి యూరప్‌లో అమెరికన్ సైన్యాలు నిర్వహించవలసిన పాత్ర ఏమిట అన్న విషయాన్నిగూర్చి కేడిచ్చుట అమెరికన్ త్రయ్యాంక బలసేనానులు అతి రహస్యంగా సమాలోచనలు జరిపారు.

జర్మనీ చేరుకున్నతరువాత అమెరికన్ సేనానులు జరిపిన అతిముఖ్యమైన సమావేశాలలో ఇది చేర్కొనదగింది. అట్లాంటిక్ సైనిక వ్యూహరచనా సంవిధానాలనుగూర్చి వివిధ యూరప్‌రాజ్య ప్రతినిధులతోను చర్చించేనిమిత్తం వీరుగత శనివారంనాడు జర్మనీకి వచ్చారు.

ఈ సమావేశంలో జనరల్ బ్రాడ్లే, అడ్మిరల్ లూయీడెన్ ఫీల్డు, జనరల్ వాండెన్ బర్గ్‌లు పాల్గొన్నారు.

లియాకతాలీ ఆరోపణకు: సుల్తాన్ అహ్మద్ ఖండన

పాట్నా, జులై 31: పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాకతాలీఖాన్ కరాచీలో ఇన్ పండుగసందర్భంలో చేసిన ఉపన్యాసములను ఖండించుచూ, మాజీ జైప్రాయ్ కార్యవర్గ సభ్యుడైన సర్ సుల్తాన్ అహ్మద్ నేడుప్రకటన కావించెను.

"ఇన్ పండుగ నాడు పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్‌గారికి భారతీయ ముస్లిములు జ్ఞప్తికివచ్చినందుకు ఆయనకు మేము చాలా కృతజ్ఞులము. కాని భారతీయ ముస్లింలు ఈ పండుగను స్వతంత్ర ప్రజలవలె సంతోషంతో చేసుకోలేకపోతున్నారని ఆయనచేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారం.

భగవంతుని దయవల్ల భారతదేశంలో ఆసేతు హిమాచలము ఈ ఏడు ముస్లింలు ఇన్ పండుగను అకుంఠితోత్సాహంతో చేసుకోగల్గిరి. భారతదేశంలోని ముస్లింలు స్వతంత్రులుకారనడం అర్థరహితమైనది. దేశంలో స్థితిగతులు క్రమంగా కుదటబడుతున్నవి.

భారతీయముస్లింలకు కొన్ని తీవ్రమైన కష్టనిష్ఠురములు లేకపోలేదు. కాని వాటిలో ఇంచుమించు అన్నీ దేశంలోని ప్రజలందరకూ సామాన్యమైన ఆర్థికసమస్యలేగాని ప్రత్యేకించి వారుపడుతున్న తీవ్రకష్టాలు ఏమీలేవే. భాషాసంబంధమైనటువంటివన్నీ ఉద్యోగసంబంధమైనటువంటివన్నీ చిన్న చిన్న చిక్కులు కొన్నిటిని ముస్లింలు ప్రత్యేకంగా ఎదుర్కొవలసివస్తున్నది. మాదారికి మమ్మువదిలి వేసినట్లయితే ఈ చిన్న చిన్న చిక్కులు కూడా క్రమంగా విడిపోగలవని మాకు నమ్మకం ఉన్నది కాని పెరవారు దూరాన్నుంచి ఈ విధంగా జోక్యం కల్పించుకున్నట్లయితే, వ్యవహారాలు పరిష్కారం అవడానికిబదులు చెడిపిత్రీరుతవి.

మ్యునిసిపలుప్రాంతాల్లోని రహదార్లు

కేంద్రప్రభుత్వం గ్రాంటులను పెంచే సావకాశం

మదరాసు, ఆగస్టు 1: మ్యునిసిపలు ప్రాంతములు గుండా పోవు రహదార్ల నిర్వహణకు ఇండియాప్రభుత్వం ఇచ్చే గ్రాంటును ఇతరప్రాంతములలోని రహదారినిర్వహణకు ఇచ్చేగ్రాంటుకు రెట్టింపు చేయు సావకాశ మున్నదని నిన్న సాయంత్రం ఢిల్లీనుండి తిరిగివచ్చిన మదరాసు ఖజానామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు విలేఖరులకు తెలిపిరి.

కొన్ని రాష్ట్రప్రభుత్వముల ప్రతినిధులు మ్యునిసిపలు ప్రాంతములగుండా పోవురహదార్ల నిర్వహణఖర్చు యావత్తు ఇండియాప్రభుత్వమే భరించవలెనని కోరినారు తెలిపిరి.

మ్యునిసిపలు ప్రాంతములల్లో రోడ్లకు తాకిడీ ఎక్కువగా వుండుటవలన మరమ్మతు నిర్వహణఖర్చులు అధికమనియు ఇండియా ప్రభుత్వముగారు ఇచ్చే గ్రాంటు నికరవ్యయంలో 2/3 వంతు మాత్రమేననియు తతిమా మొత్తమును మ్యునిసిపాలిటీలు, రాష్ట్రప్రభుత్వం భరించవలసియుంటుందని శ్రీ గోపాలరెడ్డిగారు తెలిపిరి.

ద్రవిడస్థానం అడియాస

హిందీ ప్రతికూలాందోళనను మంత్రి నిరసించుట

మదరాసు, ఆగస్టు 1: గౌ॥ మంత్రి మాధవమీనవనుగారు పెదునాయకమ్ పేటలో భారతదేవి జాతీయ యువజనసంఘం 12 వ వార్షిక సభయం దుపన్యశించుచు యిటువంటిసంఘాలు కాంగ్రెసు ప్రభుత్వాలుచేసే ఘనకార్యాలను ప్రజల కెరుకపరచి, దుష్ప్రచారాన్ని ఖండించుటకు తోడ్పడాలని కోరిరి. వారు ప్రసంగించుచుండగా "హిందీ ప్రతికూలవాదులు తమ ప్రచారం సాగించుకొన నిరోధించుట ప్రజాహక్కులకు నిరోధంకాదా?" అని ప్రశ్నించుచు ఎవరో చీటిపంపిరి. దానికి ప్రత్యుత్తరంగా మంత్రిగారు యిట్లు తెలిపిరి :-

"హిందీ ప్రతికూలవాదమును ద్రవిడ కజగంవారు సాగించుచున్నారు. ఈపార్టీ వారెవరు. పూర్వం బ్రాహ్మణులనునిందించిన జస్టిసు పార్టీవారా. హిందీచావాలి, బ్రాహ్మణులు చావాలని అరచినంత మాత్రాన ప్రయోజనంలేదు

బ్రాహ్మణులు తెలివైనవారు కనుక త్వరగ ఇంగ్లీషు నేర్చుకొని ఉద్యోగాధికారాలు సంపాదించిరి. తక్కినవారు సోమరులై వెనుకబడి బ్రాహ్మణులనిందింపసాగిరి. జస్టిసు పార్టీవారు అధికారంలో నున్నంతకాలం ఇంగ్లీషువారికి వెనుకపాటుపాడిఅరవభాష నడుగంటించిరి. భారతపాటులను బడులలో నిషేధించిరి. కాంగ్రెస్ ప్రభుత్వంవారు ఆ పాటలను ప్రజాసొత్తుగా కొనిపేసిరి.

"ఇకముందు ఇంగ్లీషుస్థానం హిందీ పొందును ఇప్పటినుండి హిందీ నేర్చుకొని పాండిత్యం సంపాదించినచో ముందుకు నుంచిది. ద్రవిడస్థానం పాకిస్థానువలె విడబడుట అసాధ్యం. ఇండియాలో దక్షిణ భాగం చేరియుండకతప్పదు. కనుక హిందీ నేర్చకతప్పదు. ద్రవిడకజగం నాయకుడు వివాహమాడితే కూడదని ఆ పార్టీవారు ప్రతికూలాందోళన చేసిరి. వివాహ విషయాలలోగూడా అడ్డుకునుట ప్రజాహక్కుల రక్షణయే అయినచో అటువంటి హక్కులనుండి అటువంటి పార్టీనుండి దేవుడు మనలను రక్షించుగాక." అని మంత్రిగారు నుడివిరి.

పిల్లల చిత్రకళ

నగరములో ప్రదర్శన ప్రారంభము

చెన్నపట్నం, ఆగస్టు 2: మదరాసు బాల బాలికల చిత్రకళా ప్రదర్శనమును నిన్న సాయంత్రము విద్యామంత్రి శ్రీ కె. మాధవమీనవన్‌గారు వైయంకి ఏలో ప్రారంభించిరి. అనేకమంది స్త్రీలు, మహాజనులు సభకు విచ్చేసిరి.

శ్రీ ప్రకాశ బంగారాగారు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు మంత్రిగారికి, యితరులకు స్వాగతము తెలుపుచూ బాల బాలికల చిత్రకళాభిరుచులను ప్రోత్సహించి పెంపొందించే ఉద్దేశ్యముతో యీ ప్రదర్శనము ప్రతియేడూ నిర్వహింపబడుతున్నదనియు, యీ సంవత్సరం 44 పాఠశాలల పిల్లలు సుమారు 800 వస్తువుల ప్రదర్శనమునకు పంపియున్నారనియు పలికిరి. ప్రదర్శనము 6 వ తేదీవరకు తెరువబడుయుండునని కూడా అన్నారు.

శ్రీ కె. మాధవమీనవన్‌గారు ప్రదర్శనమును ప్రారంభించు చూచి చిత్రకళా వస్తువులను ప్రదర్శనమునకుపంపి పాల్గొన్న బాల బాలికలను అభినందించిరి ఈ ప్రదర్శనము చూచినవారికి న్కూలుపిల్లల చిత్రకళాభిరుచులు యెంతవరకున్నదనే సంగతి విదితము కాగలదు. కళాదృష్టితో వాటిని విమర్శించలేకపోయిననూ అవన్నీ మనోహరముగా నున్నవని మాత్రము చెప్పగలను. పిల్లల అభిరుచులేమైనవూ వెనుకటి విద్యావిధానంలో వారికి అనేక విషయములు నేర్పుతూ వారలు యే ఒక్క వృత్తికని అర్హులైనవారుగా నొవరించని విధానముండెను. కాని, ప్రస్తుతము ప్రభుత్వము వారు మహాత్మా గాంధీ, డా॥ జాకీర్ హుసేన్ గార్లు నిర్దేశించిన బేసిక్ విద్యా విధానమును అమలు పరుచుటకు పూనియున్నారు. ఈ పద్ధతివల్ల విద్యార్థుల అభిరుచి తెలిసి కొనితదను గుణ్యముగా అవసరమైనకళగాని, వృత్తిగాని వారికి నేర్పబడుచున్నది. ఈ విధానము సెకండరీ తరగతులలో ప్రయోజన పడునాయనే సందేహము తనకు కొంత కలిగినదిగాని అనుభవంలో అవిశ్కముగూర్చి సందేహములు తొలగి పోయెనని. పిల్లల అభిరుచులు పెంపొందించుట కిట్టి ప్రదర్శనములు ఉపకరించునని చెప్పుచూ ప్రదర్శనము విజయమును ఆశించిరి.

శ్రీ సి. కాంతప్పనాయిగారు కార్యదర్శి, వందనము లర్పించుటతో సభముగిసెను.

అఖిలభారత చిత్రకళా ప్రదర్శనం

మదరాసు, ఆగస్టు 2: శ్రీ ఎస్. ఎక్ చామకూర్‌గారు ద. ఇ. చిత్రకారుల సంఘ కార్యదర్శి, యిట్లు వ్రాయుచున్నారు:

ఆగస్టు మూడోవారంలో మదరాసులో అ. భా. చిత్రకళా ప్రదర్శనము ద ఇ. చి. సంఘంవారు జరుపదలచిరి గావున, ఆంధ్ర చిత్రకారులు, అందు పాల్గొన దలచినవారు తమ చిత్రములను, ఎగ్మూరు మ్యూజియంలోనున్న వైసంఘ కార్యాలయమునకు యీనెల 10-18 తేదీలలోగా అందేటట్లు పంపగోరెదను.

మదరాసు మార్కెట్టు

మదరాసు, ఆగస్టు 2:

బంగారు - వెండి	
(మురింపుధర - సాయం 6-30 గంటలకు)	
సవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	74-6-0
పెద్దా బంగారు	114-0-0
మాసు బంగారు	111-12-0
వెండి 100 తులాలు	164-0-0
వెండి ఒక తులం	1-11-6
వేరుశెనగగింజలు	
(531పౌనులు (ఒకటికి) మెషీన్ పరకు బజారు ధర)	180-0-0
వేరుశెనగనూనె బజారు ధర (ఏవరేజి) (3%, 3% ఎఫ్. ఎఫ్.ఏ. టేసిస్)	384-0-0
ఆముదం	
(500 పౌన్లు) గల కాండీ ఒకటికి	
మొదటిరకం	రు. 305, 310
రెండవరకం.	రు. 280, 290
కొబ్బరినూనె	
87 (పౌన్లు)గల డబ్బా 18	రు. 32-4-9
పంచదార	
మోతీపూర్ (2అం।)	రు. 108-0-0
కిడా "	రు. 108-0-0
లక్ష్మీగంజ్	108-0-0
సాందవగర్	108, 110
"కాన్పూరు"(2అందరు)	110-0-0
"బూరా" (25 పౌనులు)	12-0-0
సుగర్ కాండీ 25 పౌ	రు. 15-0-0
ఆస్కా చిల్లర ధర పౌను 1 కి	1-7-6



ఈ ప్రశస్తమైన సువాసన టాయిలెట్ సబ్బు మామూలు బట్టలసబ్బుతో తక్కువ అరిదైనదే అంటే మీరు నమ్ముతారా? అయినప్పుడు అన్నివిధాలా ఉత్తమమైన ఈ సబ్బును వాడక ఆ ప్రయోజనాన్నీ, ఆనందాన్నీ ఎందుకు పోగొట్టుకోవాలి? దీని చక్కటి పుష్కలమైన నురుగు అలసిన నా శరీరాన్ని శుభ్రపరచి నా కెంత హాయినిస్తున్నది! ఈ 'బావి' బ్రాండు సబ్బు నూటికి నూరుపాళ్ళు శుద్ధమైనది. టాయిలెట్ సబ్బులు చేయబడవలసినరీతిగా మిక్కిలి శ్రద్ధగా తయారుచెయ్యబడింది. ఆ బట్టలసబ్బులమాదిరి ఇందులో నూటికి 50 పాళ్ళు నీళ్ళుండవు. ముందుగానే నాకు తెలిసిఉంటే కవవద్ద సబ్బుల్లావాడి నా వర్మానికి చెరుపుచేసుకొని ఉండేవాడినికాను.

నెం. 1 . నెం. 2
'వత్సు' . 'కాండల్'
లండ (ఏం)
బిస్కిట్ వాల్
పేపింగ్ పిక్
పేపింగ్ 'కాండీ'

నూటికి నూరుపాళ్ల పరిశుద్ధమైనదనియు, జంతువులక్రొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

Godrej గోద్రెజ్
Turkish Bath
టర్కిష్ బాత్
గోద్రెజ్ సోప్సు, లిమిటెడ్.,
బొంబాయి. 1 6 4½ గ్రా. శ్వేత
కాప్సులు: 6/36 కు వెయ్యి రూ.

తప్పించుకొనండి



ఆ దుర్దా అనవసర వ్యయం

తప్పించుకొనండి. రైలుమీద పంపే సామాన్లు దెబ్బతినటంవల్ల, పోవటంవల్ల, ఖరీదులకూ, రైల్వేలకూ చాల అనవసర వ్యయప్రయాసలు కలుగుతున్నవి. సామాన్లను బందోబస్తుగా ప్యాక్ చేసి, వాటికి స్పష్టంగా లేబిల్ వేసి, మార్కు చేస్తే అవి రవాణాలో దెబ్బలు తినటం, పోవటం తప్పుతుంది. సామాన్లు పంపేవారికీ అవి చేరవలసినవారికీ ఆదుర్దా తప్పుతుంది. రైల్వేలకు, ఇలాంటి నష్టపరిహారపు క్లెయిముల క్రింద ఏటేటా చెల్లిస్తున్న రెండుకోట్ల రూపాయిలు కలిసిరావటానికి వీలవుతుంది.

విడి సామాన్లకు ప్యాక్ లేబిల్ మార్కు శ్రద్ధ ఇవ్వండి

భారత ప్రభుత్వపు రైల్వేలచే ప్రకటింపబడినది

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: మద్రాసు.

మద్రాసు రాష్ట్రములో ముఖ్య ప్రదేశాలన్నిటిలోను, బొంబాయి లోను, బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

జారీచేసి చందా వేసిన
మూలధనము రు. 72,00,000
అడిగిన మూలధనము రు. 53,00,000
రిజర్వుఫండు రు. 62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

కొండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నార్సు వెస్టు లైనుమీద సెట్టిగుంట-కోడూరు మధ్య 104-6-7 మైలు వద్ద నెం. 246 రు, బ్రిడ్జి తిరిగి నిర్మించుటకు నీలువేసిన కొండర్లు 1949-వ సం॥ ఆగస్టు 12-వ తేదీ శుక్రవారము పగలు 12 గంటలవరకు, మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే తీసుకొనబడును.

సెట్టు 1-కి పదిరూపాయల వంతున నగదు చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరు ఫారములు యితర డాక్యుమెంట్లు జారీ చేయబడును.

టెండరు 1-కి రు 1,000/-ల వంతున ముందుగా ధరావతు సొమ్ము చెల్లించవలెను.

చేయవలసిన పని విలువ సుమారు రు 50,000/-లు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఆదోనివద్ద స్టేషన్, గుడ్సు షెడ్కు పోవు రోడ్లను సిమెంటు కాంక్రీటింగు చేయుటకు నీలువేయబడిన టెండర్లు 12-8-1949 తేది సుక్రవారము పగలు 12 గంటలవరకు మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ యింజనీరుగారిచే తీసికొనబడును.

సెట్టు 1-కి పదిరూపాయల వంతున నగదు చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరు ఫారములు యితర డాక్యుమెంట్లు జారీ చేయబడును.

టెండరు 1-కి రు 500/- ల వంతున ముందుగా ధరావతు సొమ్ము కట్టవలెను.

పని విలువ సుమారు రు 25,000/- లు.

దాదాపు ఏకరూ 44,300 చ॥ అడుగులు

ప్రశస్తమైన మా క్రొత్తి రకపుఎట్టముల క్యాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. వివరములకు:
National Calendar Mfg Co. Howrah.

DEAFNESS

Partial or total-complicated with head noices and other troubles - how long and what causes-cured radically and permanently in four weeks by our safe sure world - wide reputed and tested herbal home-treatment. Guaranteed cent per cent success, Particulars on request. Please Correspond in English.
Kamala Works, Panchpota, Bengal.

కొండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

బెజవాడ స్టాకు డిపోనద్ద సరుకులను తోలుట నర్దుట మొదలైన యేర్పాట్లు

బెజవాడ స్టాకు డిపోనద్ద 1-9-49 మొదలు ఆరుమాసములకు గాని, యాలోగా గ్రెయిన్ కాపు అగ్రకైజేమన్ సూచి వేసినచో అప్పటికరకు గాని పురుకులు తోట్టెలు, బస్తాలు, మెందర్లైన పనులకు, నీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములో పంపబడును. ఫారము ఖరీదు రు. 1/- (పన్ మినహాయింపు మాత్రమే) మద్రాసు, పార్కు టౌనులోని యీ రైల్వే మేనేజర్ ఆఫీసు కాషియరుకు చెల్లించబడవలెను.

ఫారం గ్రీన చెల్లించిన ఖరీదుకు పనేజర్ ఆఫీస్ క్యాషియర్ల జారీచేయబడిన రసీదు అప్పీలు చేసినచో గూడెంచి రకమ వంతకయినాడు అప్పీలు వంచి, టెండరు నామలు కంట్రాక్టు నియమము నిబంధనలతో పాటు టెండరు ఫారములు తీసుకొనవచ్చును. టెండరు ఫారము ఒకటిని మరియొకరికి బదిలీ చేయబడును. దాని బదులు వాపసు చేయబడును.

పూర్తి చేసిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 10-8-49 మ. 3 గం. లు

మద్రాసు, 31-7-49. } ఆఫీసర్-ఇన్-చార్జి; (GS & RR)

కొండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

బెజవాడ స్టాకు డిపోనద్ద సరుకులను తోలుట నర్దుట మొదలైన యేర్పాట్లు

బెజవాడ స్టాకు డిపోనద్ద 1-9-49 మొదలు ఆరుమాసములకు గాని, యాలోగా గ్రెయిన్ కాపు అగ్రకైజేమన్ సూచి వేసినచో అప్పటికరకు గాని పురుకులు తోట్టెలు, బస్తాలు, మెందర్లైన పనులకు, నీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములో పంపబడును. ఫారము ఖరీదు రు. 1/- (పన్ మినహాయింపు మాత్రమే) మద్రాసు, పార్కు టౌనులోని యీ రైల్వే మేనేజర్ ఆఫీసు కాషియరుకు చెల్లించబడవలెను.

ఫారం గ్రీన చెల్లించిన ఖరీదుకు పనేజర్ ఆఫీస్ క్యాషియర్ల జారీచేయబడిన రసీదు అప్పీలు చేసినచో గూడెంచి రకమ వంతకయినాడు అప్పీలు వంచి, టెండరు నామలు కంట్రాక్టు నియమము నిబంధనలతో పాటు టెండరు ఫారములు తీసుకొనవచ్చును. టెండరు ఫారము ఒకటిని మరియొకరికి బదిలీ చేయబడును. దాని బదులు వాపసు చేయబడును.

పూర్తి చేసిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 10-8-49 మ. 3 గం. లు

మద్రాసు, 31-7-49. } ఆఫీసర్-ఇన్-చార్జి; (GS & RR)

విద్యుచ్ఛక్తి సంస్థలపై ప్రభుత్వాధిపత్యం

మద్రాసు, ఆగస్టు 2: నవ్వరాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి కంపెనీలను ప్రభుత్వంవారు కలపరచుకొనునపుడు యిచ్చే నష్టపరిహారం నిర్ణయించు నియమాలు విధించు చట్టం, కేంద్రప్రభుత్వంవారి ఆమోదం తెలియగానే ప్రకటించబడునని, మరమ్మత్తుశాఖ మంత్రి శ్రీ భక్తవత్సలంగారు సోమవారంసాయంకాలం ఢిల్లీ నుండి రాగానే తెలిపిరి. ఈ విషయమయి రాష్ట్రప్రభుత్వపు ఉద్యోగులు చర్చించి నిర్ణయించియుండిరనియు, కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గంవారు అంగీకరించవలసి యున్నదనిరి.

సిక్కిం పరిపాలన ఇండియా ప్రభుత్వానికి మహారాజా ఒప్పగింత

సిక్కిం సంస్థాన కాంగ్రెసు అధిక్షేపణ

కలకత్తా, ఆగస్టు 1: సిక్కిం సంస్థాన కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడగు టాషీ సెరింగుగారు కలకత్తాకు విచ్చేసిరి. సెరింగుగారు రిట్లు చెప్పిరి.

సిక్కిం మహారాజాగారి కోరిక ననుసరించి ఇండియా గవర్నమెంటు సిక్కిం పరిపాలనాధికారమును స్వీకరించుట ప్రజాస్వామ్య సూత్రములకు విరుద్ధము. సిక్కింలో ఏర్పడియున్న ప్రజాప్రతినిధి వర్గమైన మంత్రివర్గమును యీ విషయములో సంప్రతించకుండా పూర్తిగా నిర్లక్ష్యము చేసినట్లయినది. సిక్కిం సంస్థానములో జనసంక్షోభము కొంత సంభవింపగలదని ఇండియా గవర్నమెంటు భయపడికి కాని, అట్టి అల్లకల్లోలము ఉపద్రవము మించుటకు జనులెవరైనను బెదరించుచున్నట్లుగా అప్పట్లో వ్యవహరించుచున్న మంత్రివర్గమున కెరుక లేదు. ప్రస్తుతము సిక్కిం సంస్థానములో శాంతికి భంగములేదు కాని, ప్రజలలో అసంతృప్తి వృద్ధిచేసిన ఎడల సిక్కింలోనికి చేరగూడని కొన్ని రాజకీయవర్గములవారు సిక్కింలోనికి ప్రవేశింపగలరు. సెరింగుగారు పాట్నానుండి కలకత్తాకు విచ్చేసిరి. వీరి వెంట సిక్కిం సంస్థాన కాంగ్రెసు సైన్యప్రెసిడెంటగు శ్రీ. ఆర్. ప్రధాన్‌గారు కూడా వచ్చిరి. వీరు రేపు సిక్కిం సంస్థాన ముఖ్య నగరమైన గాంగ్‌టోకునకు పోవుచున్నారు. సిక్కిం సంస్థాన భవిష్యత్తును గూర్చి భారతీయ నాయకులతో చర్చించిన విషయములను సిక్కిం సంస్థాన కాంగ్రెసు యొక్క 27 మంది సభ్యులుగల వర్కింగు కమిటీకి నివేదించెదరు.

సయాం నుండి బియ్యం: అమెరికా నుండి మెలో దిగుమతి

మద్రాసు, ఆగస్టు 2: కొచ్చిన్ రేవుకు జులై 28 న సయాం నుండి 7 వేలటన్నుల బియ్యం తెచ్చిన ఒక నౌక అమెరికా నుండి 9 వేల టన్నుల మైలో తెచ్చిన ఒక నౌక చేరుకున్నవి. 30 వ తేదీన ఒక నౌక సయాం నుండి 1800 టన్నుల బియ్యం తెచ్చి కొచ్చిన్ రేవులో దింపినది. బియ్యం తిరువాన్కూర్ కొచ్చిన్‌లకు, మైలో మద్రాసుకు పంపబడుచున్నవి.

రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వ లావాదేవీలు

మదరాసు, ఆగస్టు 1: రాష్ట్ర ప్రభుత్వం - కేంద్ర ప్రభుత్వాల మధ్య రాబడి పంపకాలపూర్వి విచారింప ఒక సంఘం నవంబరులో నియమించబడును. దీని నివేదిక వచ్చే మార్చి నెలలో లభించును కాగలదు. నూతన రాజ్యాంగ విధానంతో బాటు, ఆనివేదిక అమలు జరుగగలదు. అని ఆర్థిక మంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు నిన్న జాయంకౌలు ఢిల్లీనుండి రాగానే తెలిపిరి. ఆర్థిక మంత్రుల సభయందు ప్రభుత్వాలు నడిపిస్తున్న వ్యాపార సంస్థలపై రాబడిపన్ను మినహాయించుట గూర్చి చర్చించబడెను కాని, ఎట్టి నిర్ణయం జరుగలేదనియు, శ్రీ॥ మర్రిచెన్నారెడ్డి గారు యీ విషయం వివరంగా ఆలోచింపవలసియు తెలిపిరి.

మదరాసు ట్రాంవేకంపెనీ కార్మికతగాదా

మదరాసు, ఆగస్టు 1: మదరాసు ఎలెక్ట్రిక్ ట్రామ్సు కంపెనీవారి కార్మికులకు జీతములతో పండుగలకు ఇచ్చు శెలవు 7 నుండి 12 కి పెంచుట, డబ్బులెక్కట్టగ్గి నందుకు బస్తగపు చేయబడిన ఇద్దరు కండక్టర్లను తిరిగి ఉద్యోగములోనికి తీసుకొనుట, కన్డక్టరు ఇచ్చు ఇంక్రిమెంటు మొత్తములను పెంచుటగూర్చి ఏర్పడిన తగాయిదా పరిష్కారము నిమిత్తం పారిశ్రామిక కోర్టుకు రిఫరు చేయబడినది.

కీ॥ శే॥ పంచనాదం అయ్యర్

మద్రాసు, ఆగస్టు 1: అఖిల భారత హిందూముస్లిమ్ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షుడు అయిన పంచనాదం అయ్యర్ గారు, యీ ఉదయం మరణించియి. ఆయన మద్రాసు వ్యాయవాదులలో ప్రముఖులు. వీరు 1932 లో పి. యు. యం మహాసభలో చేరి అనిబీసెంటుతో నే ప్రముఖులయ్యారు.

సేలం దేవాలయంలో జంతుబలి నిషేధం

144 వ సెక్షన్ అమలు

సేలం, ఆగస్టు 1: సేలం మారియమ్మన్ గుళ్లో ప్రాయశ్చిత్తాలు, మొక్కుబళ్లకింద నారాసాలు గుచ్చుకొనుట లేగం లోకి ఇరువ కొక్కెములు గుచ్చుకొని దాని అగ్రభాగంతో ఊగుట, మొదలైన ఆత్మహింస కార్యక్రమాలను నిషేధిస్తూ సేలం సబ్ డివిజనల్ మాజిస్ట్రేట్ 144 వ సెక్షను కింద నిషేధాజ్ఞను జారీ చేశాడు. ఈ ఉత్తరవు 15 రోజులు అమల్లో ఉంటుంది. పోలీస్ కర్ఫ్యూ సెక్షన్ కోరిక మీద ఈ ఉత్తరవు జారీ చేయబడ్డది.

ఈ ఆచారాలు ప్రజారోగ్యానికి భంగం కలిగించుటయే కాక శాంతిభద్రతలకు కూడా భంగకారులని మాజిస్ట్రేట్ పేర్కొన్నాడు.

తన్ను చెరచవచ్చినవానిపై ప్రతీకారము

చెన్నపట్నం, ఆగస్టు 2: ఏకాంబరేశ్వరుడు అగ్రహారమున నొకయింట్లో ఒక మిలిటరీ ఉద్యోగి ఆయన భార్య అత్తనివసించుచున్నారు. ఆయన స్నేహితుడొకడు కొంత వయస్సునూ నవాడే స్నేహపరిచయముతో యీనాడు ఉదయము అయింటికి వచ్చెనట. ఇంటి యజమాని యేదో పనిమీద బయటికి వెళ్లిన సమయముచూచి ఆయ్య కి ఆయిల్లాలిని బలవంతముచేయ ప్రయత్నించి ప్లేడుతో ఆమెను బెదరించెనట. అపుడామ్రీ సాహసముతో ప్లేడును లాగుకొని తనపై అపచారము చేయబోయినవాని మర్మావయవమును ప్లేడుతో తీవ్రముగా గాయపరచెను. అతను యింట్లోనుండి తప్పించుకొని యే ఆసుపత్రిలోనూ చేరక పరారి అయియున్నాడు. పోలీసు లాతనికై వెదకుచున్నారు

మదరాసు ఆంధ్ర హరిజన సేవాసంఘం

కె. సి. కొండయ్యగారు యిట్లువ్రాయుచున్నారు:— చెన్నపురిలోని వివిధ హరిజన సంఘాల ప్రతినిధులు 24 వ తేదీన చూళైలో పండిత నెహ్రూ సేవాసంఘమునందు సమావేశమయి, మదరాసు హరిజన మహాసభ ఎన్నికలు కార్యసభ్యులైన తమలోకొందరికైనా తెలియకుండా కన్యూనిస్టు సామభూతి గలవారిచే జరుపబడినందున ఆ చర్యను ఖండిస్తు, హరిజనులంతా కాంగ్రెసుసంస్థక్రిందనే పనిచేయ సంకల్పించినందున, హరిజనాభివృద్ధికి కాంగ్రెసులో కలసి పనిచేయుటకు త్రిగ ఆంధ్ర హరిజన సేవాసంఘం అను పేరన యీ దిగువ కార్యవర్గముచే స్థాపించబడినది: తాత్కాలికాధ్యక్షులు: శ్రీ కర్రా తిరుపాలుగారు; ఉపాధ్యక్షులు కా॥ పూరి దేవదాసుగారు, శ్రీ భూలోకం రూపాలుగారు, గౌ॥ ప్రధాన కార్యదర్శి:- శ్రీ గేరపాటి వెంకటస్వామిగారు; సంయుక్త కార్యదర్శి: కె. సి. కొండయ్యగారు, బి. వెంకట్రామయ్యగారు, కోశాధిపతి: సింగంచిన్న రాఘవయ్యగారు, ఇంకా 15మంది కార్యవర్గ సభ్యులు.

స్వ॥ శ్రీ

లోకమాన్య వర్ధంతి మహోత్సవాలు

బొంబాయి, ఆగస్టు 1: భారతి స్వాతంత్ర్యోద్యమ పితామహులు, కీ. శే॥ లోకమాన్య బాలగంగాధర తిలక్ 29 వ వర్ధంతి మహోత్సవాలు ఈ నెల బొంబాయి నగరంలో విధంగా జరిగినవి.

1920 ఆగస్టు 1 వ తేదీన తిలక్‌గారు సమాధిచేయబడిన చౌపాటీ సైకతమైదానమీదకు కాంగ్రెస్ భవనంనుంచి వలంటీర్లు కాగడాల ఉత్సవం జయఘోషల దీపాలు, వర్షం కురుస్తున్నా ఈ ఉత్సవం నిలుపుచేయబడలేదు.

రాష్ట్రభాషా వ్యవస్థాపరిషత్తు

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రయాణం

గుడివాడ, జులై 31: ఢిల్లీలో ఈ నెల 6, 7 తేదీలలో జరుగబోవు రాష్ట్రభాషా వ్యవస్థాపరిషత్తులో ఆంధ్రదేశం తరపున పాల్గొనుటకు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు కూడా వస్తున్నారు. శ్రీ సత్యనారాయణగారు 4-వ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలు

పెనుగుదురు, (కాకినాడ తాలూకా) ఆగస్టు 1: ఈ వూళ్ళో కల్వల పద్మావతి అనబడు ఆమె జులై 22-వ తేదీ రాత్రి ముగ్గురు మగశిశువులను ప్రసవించింది. రెండు గంటలపిదప మాతృమీ శిశువు మృత్యువు చనిపోయారు

శ్రీ యం. టి. రాజుగారు

నెల్లూరు, ఆగస్టు 1: ప్రస్తుతం నెల్లూరు మెంటు సెక్రటరీగా వుంటున్న శ్రీ యం. టి. రాజు, ఐ. సి. యస్, పరిశ్రమలశాఖ డైరెక్టరుగా నియమించబడిరి.

హెబియస్ కార్పస్‌దరఖాస్తులో న్యాయమూర్తుల భిన్నాభిప్రాయం

చెన్నపట్నం, ఆగస్టు 1: ప్రజాశాంతి రక్షణచట్టము సెక్షను 3 క్రింద నిర్బంధితుడైయుండే కృష్ణాజిల్లా వాస్తవ్యుడు శ్రీ దేవరి లక్ష్మీనారాయణ తరపున హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ దరఖాస్తును న్యా॥ హార్వీల్, న్యా॥ బాలకృష్ణయ్యర్‌గార్లు విని భిన్నాభిప్రాయము వెలిబుచ్చుచూ యీ దినం తీర్పు చెప్పిరి. ఈ రెటిట్యూ 1-1-49 వ తేదీని అరెస్టు చేయబడెను. అతను విజయవాడనుండి హైదరాబాదులోగల కమ్యూనిస్టుప్రాంతాలకు గంధకము సూదికారము మొదలగు వ్రేలుడు పదార్థములు రవాణా చేసెనను నేరమునకు పోలీసులు ఆయనను అరెస్టు చేసి నిర్బంధములో నుంచిరి.

ఆ కేసు విచారణలో నుండగా అతను బెయిలుకు దరఖాస్తు పెట్టెను. ఆతనికి బెయిలు మంజూరగుటకు పూర్వం పోలీసు లాతనిని ప్రజాశాంతిరక్షణ చట్టముక్రింద నిర్బంధించిరి ఈ డిటెన్యూ విషయము సలహాసంఘము వారికి విన్నవించబడి యున్నది. హైకోర్టులో హెబియస్ కార్పస్ దరఖాస్తు విచారణకు రాగా న్యా॥ హార్వీల్‌గారు డిటెన్యూ వ్రేలుడు పదార్థములు హైదరాబాదులోని ప్రాంతాలకు పంపియుండుటవల్ల ఆచర్య అక్కడి ప్రజాశాంతికి భంగకరమనుటగాని నన్న రాజధానియందు ప్రజాశాంతికి భంగకరము కాజాలదని అభిప్రాయం వెలిబుచ్చి నిర్బంధితుని విడుదల చేయవలెనని తీర్పు నిచ్చిరి. ఈ కంటే పూర్వం న్యా॥ బాలకృష్ణయ్యర్‌గారు యిదే విషయంలో భిన్నాభిప్రాయము ప్రకటిస్తూ వ్రేలుడు పదార్థములు అసలు రవాణాచేసే చర్యయే యీ రాజధాని ప్రజలలో కలవరము సంక్షోభము కలిగించవచ్చును. గావున నిర్బంధితుడు అపరాధియే యనునే భావనతో డిటెన్యూను విడుదలచేయుట తగదని తీర్పునిచ్చిరి ఉభయ న్యాయమూర్తులు భిన్నాభిప్రాయముల తీర్పు చెప్పుటచే యీ విషయము మూడవ జడ్జీ నిర్ణయమునకై ప్రధాన న్యాయమూర్తికి పంపబడెను. శ్రీ యస్. కృష్ణమూర్తిగారు బార్ ఎట్‌లా డిటెన్యూ తరపున, అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఏ. యస్. శివకామి నాథన్ గారు ప్రభుత్వము తరపున వాదించిరి.

ప్రపంచపార్లమెంటరీ వర్గాలసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: వివిధదేశాల పార్లమెంటరీవర్గాల సంఘపు సమావేశము సెప్టెంబరు 6వ తేదీన స్టాక్‌హోంలో జరుగనున్నది. దీనికి ఇండియా తరపున సెప్టెంబరు 2వ ఒకప్రతినిధి వర్గము బయలు దేరుచున్నది. ఇందులో హెచ్. హెచ్. ఎల్ గౌతమ్, తొలామల్ హుస్సేన్, ఎమ్. యస్, కొలా, కె. పి. సమంతయ్యగార్లు సభ్యులు.

ఐక్యరాజ్యసమితిచే త్రిపబడినపార్లమెంటరీ వర్గాలతోకూడిన ఈ సంఘము సమితి ప్రధాన కార్యదర్శి సమర్పించబోయే నివేదికలోని ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితి మొదలైన సమస్యలగూర్చి చర్చిస్తుంది.

లోకమాన్యవర్ధంతి మహోత్సవాలు

బొంబాయి, ఆగస్టు 1: భారతి స్వాతంత్ర్యోద్యమ పితామహులు, కీ. శే॥ లోకమాన్య బాలగంగాధర తిలక్ 29 వ వర్ధంతి మహోత్సవాలు ఈ నెల బొంబాయి నగరంలో విధంగా జరిగినవి.

1920 ఆగస్టు 1 వ తేదీన తిలక్‌గారు సమాధిచేయబడిన చౌపాటీ సైకతమైదానమీదకు కాంగ్రెస్ భవనంనుంచి వలంటీర్లు కాగడాల ఉత్సవం జయఘోషల దీపాలు, వర్షం కురుస్తున్నా ఈ ఉత్సవం నిలుపుచేయబడలేదు.

రాష్ట్రభాషా వ్యవస్థాపరిషత్తు

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రయాణం

గుడివాడ, జులై 31: ఢిల్లీలో ఈ నెల 6, 7 తేదీలలో జరుగబోవు రాష్ట్రభాషా వ్యవస్థాపరిషత్తులో ఆంధ్రదేశం తరపున పాల్గొనుటకు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు కూడా వస్తున్నారు. శ్రీ సత్యనారాయణగారు 4-వ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలు

పెనుగుదురు, (కాకినాడ తాలూకా) ఆగస్టు 1: ఈ వూళ్ళో కల్వల పద్మావతి అనబడు ఆమె జులై 22-వ తేదీ రాత్రి ముగ్గురు మగశిశువులను ప్రసవించింది. రెండు గంటలపిదప మాతృమీ శిశువు మృత్యువు చనిపోయారు

శ్రీ యం. టి. రాజుగారు

నెల్లూరు, ఆగస్టు 1: ప్రస్తుతం నెల్లూరు మెంటు సెక్రటరీగా వుంటున్న శ్రీ యం. టి. రాజు, ఐ. సి. యస్, పరిశ్రమలశాఖ డైరెక్టరుగా నియమించబడిరి.

ఆగ్నేయ ఆసియాలో భారతదేశ అఖండ ప్రాభవం

"ఐర్" మాజీ ప్రధాని డీవెలరా విశ్వాసం: ఇండియాకు మరొకసారి రావలెనని అభిలాష

డబ్లిన్, ఆగస్టు 2: "ఆగ్నేయ ఆసియా వ్యవహారాలలో ఇండియా అనేయమైన పాత్రను నిర్వహించవలసి వున్నది. అని డివేలరా గ్లోబ్ పత్రికతో మాట్లాడుతూ అన్నారు.

భారతదేశంలో విద్యావంతుల సంఖ్య ఎక్కువ అవుతున్న కొద్దీ ఈ ప్రాంతంలో దాని ప్రాముఖ్యం ఎక్కువ అవుతున్నదన్న అభిప్రాయాన్ని గూడా ఆ యన ఈ సందర్భంలో వెల్లడించారు.

భారతదేశం యొక్క ప్రాభవం మైనా మీద ఎంతగా వుంటుంది అన్న విషయాన్ని గూర్చి నే నెప్పుడూ ఆలోచిస్తూవుంటాను. నా మటుకు నాకు ఈ ప్రాధాన్యం ప్రత్యేగ్రమైందిగా వుంటుందనే భావిస్తున్నాను. ఏది ఏమైనా ప్రపంచ వ్యవహారాలలో ఆగ్నేయ ఆసియాకు మంచిస్థానం వుందిఅని ఆయన అన్నారు

మూడో ప్రపంచయుద్ధమే సంభవిస్తే లోకం నాశనంకాక తప్పదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు దీన్ని పరిహరించడానికి ముఖ్యంగా రష్యాకు, ఇతర దేశాలకు మధ్య సమరసభావం ఏర్పడటం అవసరమని ఆయన అన్నారు. రష్యా మనస్సు ఏమిటో నాకు తెలియకుండావుంది. నిజానికి క్రెమ్లిన్‌లో మనతో బయటవారి క్వారికి వారి తత్వం ఏమిటో తెలియదనే అనుకుంటాను అని ఆయన అన్నారు.

డివేలరా ఇండియాకు రావాలన్న కుతూహలాన్ని వెలిబుచ్చారు. కలకత్తాను, బొంబాయిని, ఢిల్లీని ఇంకోసారి చూడాలనివుంది. ఇండియా పరిస్థితులను స్వయంగా అవగాహన చేసుకోవాలని నా అభిలాష అని ఆయన అన్నారు.

ఇండియా ప్రధానిఅంటే తనకు ఉన్న గౌరవాన్ని గూడా డివేలరా ఈ సందర్భంలో వెల్లడించారు. ఆతనికి సర్వదా సుఖం కల్గాలని ఆయన ఆశించారు.

రైలు ప్రమాదములో ఒకని మరణము

కలకత్తా, ఆగస్టు 1: గతరాత్రి బి. ఎన్. రైల్వేమీద, నాగపూర్‌వద్ద రైలు ప్రమాదము సంభవించుటచేత ఒకడు మరణించెను. ఇంకా యిద్దరు స్వల్పముగా గాయపడిరి. కలపతో నిండియున్న ఒక లారీ గుడ్సురైలుతో ఢీకొనెను. లారీలో నుండిన మనిషి ప్రాణములు కోల్పోయెను. గాయపడినవారిని నాగపూర్ మేయో ఆసుపత్రిలో చేర్చిరి.

యు. పి. లో మతకలహం: 7 గురి మరణము

గొండా, (యు॥ పి॥ రాష్ట్రము) జులై 31: ఇచ్చటికి 16 మైళ్లదూరములో నున్న లాలోపాలా డాగ్రామములో శని వారమురాత్రి జరిగిన ఒక లక్షలహములో 7 గురు మరణించిరి. మరికొందరు గాయపడిరి. గొండాజిల్లా మేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామమునకు వెళ్లి పరిస్థితులను అదుపులోనికి తీసికొనవచ్చిరి. అధికారుల అనుమతిలేనిది ఊరేగింపులు చేయరాదని, మారణాయుధములను గిట్టుగాని ఈప్రదేశములో సర్కారువారి జిల్లా మేజిస్ట్రేటు 144 సెక్షనుక్రింద ఉత్తరవు జారీచేసెను. ఈ ఉత్తరవు బల్లారంలిజిలా కు వర్తించును.

వెమునూరులో కూలి వాని మాత్య

కమ్యూనిస్టుల ఘాతుకం

మానుకోలు, జులై 31: ఈ తాలూకా వెమునూరుగ్రామానికి కమ్యూనిస్టు ముఠాఒకటివచ్చి, మోటా పిరయ్య అనే కూలివాని ఇంటిమీద దాడిచేసి, తుపాకితో కాల్చి చంపెను. ఇదివరకు ఇతనిని చావకొట్టి వదలిరి. మానుకోట తాలూకా హరిపిరాల గ్రామంలో ఒక కాంగ్రెస్ సానుభూతిపరుని హత్య గావించిరి. జులై నెలలో ఎనిమిదిమంది కమ్యూనిస్టుల దౌర్జన్యములకు బలియయిరి.

జపాన్‌తో స్టర్లింగ్ ప్రాంత వ్యాపారం

టోక్యో, ఆగస్టు 2: జపాన్‌తో స్టర్లింగ్ ప్రాంత వ్యాపార ఒడంబడిక నొకదానిని, వచ్చే 12 నెలలకు, చేసుకునే ఉద్దేశంలో స్టర్లింగ్ ప్రాంత ప్రతినిధులు నేటి ఉదయం జనరల్ మెకార్థర్ కార్యాలయోద్యోగులతో సంప్రదింపులు ప్రారంభించారు. జపాన్ వాణిజ్య మంత్రి కార్యాలయం తమ ప్రతినిధులను ఈ సమావేశాలకు ప్రేక్షకులుగా రానివ్వలేనని కోరింది. ఈ విషయమై చర్చించ బడుతుంది.

బ్రిటన్ తరపున లింగ్మన్ (టోక్యోలో బ్రిటిష్ వాణిజ్యసంఘనాయకుడు), బోర్డ్ ఫ్రేజేడ్ ఉద్యోగులు, ఆస్ట్రేలియా తరపున టోక్యోలో వాణిజ్య సలహాదారు మెంజీస్, హాల్; ఇండియా తరపున టోక్యోలో భారత వాణిజ్య సంఘ నాయకుడైన మాలేర్కర్, కె. కె. చెట్టూర్ నిరహారం తరపున జినవాసుల్ పాల్గొంటున్నారు.

1948-49 వాణిజ్య ఒడంబడికనుపట్టి నీదాదాపు కనీసం 605 లక్షల పౌన్లు విలువగల వస్తువులను చప్పుగు చేసుకోవలసి వున్నది. కాని ఆ వ్యాపారం 90 లక్షల పౌన్లు యెక్కువగా జరిగి జపాన్ యీ 90 లక్షల పౌన్లనూ సంపాదించినది. ఈ వ్యాపార పరిమితిని పెంచాలనీ, 750 లక్షల పౌన్లయినా చేయాలనీ స్టర్లింగ్ ప్రాంత ప్రతినిధులు కోరుతున్నారు.

జపాన్ డాలర్ ప్రాంతంలో లేదనీ, స్టర్లింగ్ ప్రాంతానికి సన్నిహితమైనదనీ జనరల్ మెకార్థర్ గుర్తించాలని భారతి ప్రతినిధి చెట్టూర్ అన్నాడు.

హైకోర్టు మూడవ క్రిమినల్ సెషన్సు

చెన్నపట్నం, ఆగస్టు 1: మదరాసు హైకోర్టు 3 వ క్రిమినల్ సెషన్సు న్యా॥ ఏయస్ పంచాపకేశయ్యర్‌గారి అన్యక్షతనుయీ దినం ప్రారంభమైనది. మొదట పోర్జరీ, కల్పితపత్రములు సృష్టించిన కేసు విచారణ సాగెను. ప్రప్రథమముగా జూరీలో శ్రీమతి వి. బంగలక్ష్మి అను శ్రీ జూరీగా కూర్చొన్నది.

శరణార్థుల శిబిరముల ఆరోగ్యరక్షణ నిబ్బందిష్టి

చెన్నపట్నం, ఆగస్టు 1: కీళ్పాకు, అవడి, పెరంబూరులలో గల శరణార్థుల శిబిరములలో ఆరోగ్యరక్షణ కార్యములను కొనసాగించుటకు నియమితులైయున్న నిబ్బందిని ఆగస్టు 1 వ తేదీనుండి 3 మాసాలవరకుగాని శిబిరాలు మూసివేసే వరకుగాని యుంచుటకు ప్రభుత్వము అనుమతించినది,

హెల్త్ విజిటర్లు

చెన్నపట్నం, ఆగస్టు 1: హెల్త్ విజిటర్లుగా తీర్చుటకు శిక్షణ చేయుటకు 9 మంది అభ్యర్థినులను కార్పొరేషను హెల్త్‌కమిటీ ఎంచుకొన్నది.

ఉద్యోగవార్తలు

మదరాసు, ఆగస్టు 1: డిప్యూటీ సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ యస్. యస్. అరుణాచలం ఐ. సి. యస్. సివిల్ సప్లయిల డైరెక్టరుగ పనిచేయుదురు.

సివిల్ సప్లయిల కమిషనర్ కార్యదర్శి శ్రీ యస్. యస్ మణి ఐ. సి. యస్. ఫుడ్ ప్రొడక్షన్ కార్యదర్శిగా నియమించబడిరి.

సౌత్ ఆర్కాటు జిల్లా కలెక్టరు ఎ. ఎస్. మాస్కెరెన్హాస్ శ్రీ యస్. యస్. మణికి బదులు సివిల్ సప్లయిల కమిషనరుగా కార్యదర్శిగా నియమించబడిరి.

జి. అబ్దుల్ సత్తార్ పాకిస్థాన్ నుండి వచ్చి సౌత్ ఆర్కాటు, శ్రీ యస్. రాజగోపాలయ్యంగార్ నీలగిరుల నుండి చంగల్పట్టు, కోయంబత్తూరు కలెక్టరు కె. పి. యల్. గ్విన్ ఐ. సి. యస్ నీలగిరుల కలెక్టరుగ నియమించబడిరి

శ్రీ కె. యస్. శివస్వామి అయ్యర్ ఐ. ఎ. యస్. శెలవు అనంతరం చిత్తూరు జిల్లా చంద్రగిరి డివిజన్ అసిస్టెంటు కలెక్టరుగ నియమించబడిరి.

మదరాసు లెజిస్లేచరు డిప్యూటీ కార్యదర్శి శ్రీ యం. మాణిక్యరావు జులై 19 నుండి ఆగస్టు 13 వరకు, 25 నుండి శెలవు మంజూరు చేయబడిరి.

రేడియో ప్రోగ్రాములు

ఆగస్టు 4-వ తేదీ గురువారం

మద్రాస్ (ఎ): ఉ॥ 7.30 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం. 8.15 సినిమా పాటలు (రి). మ॥ 1.40 [illegible] పాటలు (రి). 2.45 [illegible] కథలు. సా॥ 4.30 పాఠశాల సంగీతం (రి). 5.30 సి. కనకలింగేశ్వర్ వాయిద్యగానం. 6.20 పి. వీల గాత్రం, 7.30 గ్రామఫోన్ కీర్తనలు. రా॥ 8.15 గానం, తానం, పల్లవి-కొరైకుడి సాంబశివయ్యర్ కీర్తన, ముత్తయ్యర్ మృదంగం.

మద్రాస్ (బి): ఉ॥

సూళూరుపేటలో హరిజనదినోత్సవము

దేవాలయములలో ప్రవేశం

సూళూరుపేట, జులై 31: సూళూరుపేట తాలూకా హరిజనోద్ధరణ సంఘాయాజమాన్యమున, తే. 10-7-49 హరిజన దినోత్సవము అత్యంత వైభవముగా జరిగెను. ఉదయం దేవాలయపురస్థములో శ్రీ గాంధీజీ విగ్రహమును అలంకరించి వివిధగ్రామ హరిజనసంఘాల ప్రాతినిధ్యముతో గొప్ప ఊరేగింపుజరిగి, నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. యస్. మలయప్పన్‌గారి అధ్యక్షతన సూళూరుపేట శ్రీ ఆంజనేయస్వామి, మన్నారుపోలూరు శ్రీ మన్నారు కృష్ణస్వామి దేవాలయములలో హరిజన ప్రవేశము జరిగెను. మధ్యాహ్నం షుమారు మూడు వేలమంది బీదహరిజనులకు శ్రీ కాళంగి చిన సుబ్రహ్మణ్యం శెట్టిగారు అన్నదానము చేసిరి. సాయంత్రం స్థానికహైస్కూలు ఆవరణలో పోటీపందములు జరుపబడినవి.

శ్రీ ఆర్. యస్. మలయప్పన్‌గారు బహిరంగసభలో ఉపన్యసించుచు కొన్ని గ్రామ సీమలలో ఇంకను అస్పృశ్యతా నివారణ కావలెనియు, హరిజనులకు ఇబ్బందులు పూర్తిగా తొలగవలెనియు, మన భారతదేశపు భాగ్యవిధాతయైన గాంధీజీ ఆశయములను ప్రజలందరు సిద్ధింపచేయుటకు పూనుకొని హరిజనులను అన్ని విషయములలో సమానదృష్టితో చూచి, కులభేదములకు ఇంకను తావివ్వకూడదనియు ఉద్బోధించిరి.

నిన్నటి పోటీ పందెములలో గెలిచినవారికి ఈదినం ఉదయం శ్రీమతి మలయప్పన్‌గారు బహుమతులిచ్చారు. శ్రీ ఆర్. యస్. మలయప్పన్‌గారు వయోజన విద్యాకరగణిని ప్రారంభించిరి.

స్థానిక హరిజనహాస్టలు సహా యార్థం సూళూరుపేట గాంధి నాట్యమండలి వారి చే ఈదినం 'రామదాసు' నాటకం ప్రదర్శింపబడెను.

ఉత్సవములోని కొన్ని ముఖ్యమైన ఘట్టములు ఫిల్ము తీయబడినవి. స్వ. వి.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గం

విజయవాడ, జులై 30: ఇచ్చటి ఆంధ్రరత్నభవనంలో 27 వ తేదీ మధ్యాహ్నం ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతక్రింద జరిగినది. విశాలాంధ్ర నిర్మాణమును గూర్చి, మునిసిపల్ ప్రాంతాలలో బండ్ల లైసెన్సును గూర్చి మరికొన్ని విషయాలను గూర్చి కొన్ని తీర్మానాలు చేయబడినవి.

బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థి సంఘసభ

బాపట్ల, జులై 30: బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల సంఘపు నూత్న సంవత్సర ప్రారంభోత్సవ సందర్భంలో నిన్న సాయంకాలము శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు "స్వతంత్ర భారతదేశ పునర్నిర్మాణము"ను గూర్చి గంభీరోపన్యాస మొసంగిరి. గాంధీజీ సూచించిన మార్గముల నవలంబించుటే భారత ఆర్థిక, సాంఘిక సమస్యలకు పరిష్కార విధానమని వారు చెప్పిరి.

మద్యనిషేధంక్రింద శిక్షలు

నిడుబ్రోలు, జులై 29: పట్టాభి స్ట్రీటు బి. వి. సుబ్బారావుగారు మద్యనిషేధచట్టం కింద సోటం వెంకయ్య అనునతడు గంజాయి దగ్గర ఉంచుకొన్నందుకు రు 30 లు జరిమానా విధించారు.

మంగళగిరిలో

మంగళగిరి, జులై 30: మద్యనిషేధ చట్టమునకు ఉల్లంఘనగా కె. రంగయ్య అనునతడు తనవద్ద సారా వుంచుకున్నాడని 60 రూ॥ జుల్మానా లేక ఒక నెల కఠినశిక్ష విధింపబడెను. దావులూరి వీరయ్య అను నతడు సారా త్రాగినందుకు 50 రూ॥ జుల్మానా లేక ఒక నెలశిక్ష విధింపబడెను. కాఫీ ఫాక్టరీలో కలితీ చేసినందుకు గుంటుపల్లి దశరథరామయ్యకు అధికారు 25 రూ॥ జుల్మానా లేక 2 వారాల ఖైదు విధించారు. (స్వ. వి.)

నాటక కళా పునరుద్ధారణ సంఘం

బందరు, జులై 30: నాటక కళా పునరుద్ధారణకొరకు ప్రముఖ కళారాధకుల అభిప్రాయములను సేకరించవలసినదని మద్రాసు ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ సభ్యులు శ్రీ ఉయ్యూరు సుమారరాజా, కోసల సూర్యచంద్రరావు, యస్. కె. ఆచార్య గార్లు ఇక్కడకువచ్చి డి. వి. సుబ్బారావుగారు మొదలైన ప్రముఖులను కలిసికొని మాట్లాడిరి.

తెనాలికి రాక

పై కమిటీవారు మున్నటదనం తెలియకున్న పులిపాటి, తేళ్ళ, కొచ్చర్లకోట మున్నగు ప్రముఖులను దర్శించిరి. రాత్రికి కమిటీవారు బెజవాడ వెళ్లిరి.

ధాన్యంఅక్రమరవాణా: 3 పడవలు పట్టుబడుట

కడుదరోలు, జులై 31: రాజమహేంద్రవరమునకు క్రమంగా రవాణా అవుచున్న 6 పడవల ధాన్యమును తాడేపల్లి సూరెం గ్రెయిన్ మామూలుమొంటు ఆఫీసరు అల్లూరి సూర్యనారాయణగారు, మొన్న రాత్రిపట్టుకొని, స్వాధీనపరచుకొనిరి. ఈ పడవలలో సుమారు 1000 బస్తాలవరకూ వుండవని అంచనా వేయబడినది.

మిల్లులకు నీళ్ళు

ఈ గ్రామంలోని అహమ్మదియా సైకిలుమిల్లున్ను, సతారియా సైకిలుమిల్లును, మెన్న జిల్లా సప్లయి శాఖోద్యోగులున్ను జిల్లా మిల్లర సంఘం వారున్ను తనిఖీచేసి అనుమానంతోచి మిల్లుకు నీళ్లు వేసిరి.

జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థులు

ఈ పట్టణ కాంగ్రెసు సంఘంవారు గంధంసూరాజుగారధ్యక్షతనుసమావేశమై జిల్లాబోర్డు యెన్నికలకు ఈ ఫిర్కానుండి ఆ తూర్కారి అమ్మగారు జుగార్ని, ముస్లింస్థానమునకు ఆహమ్మదుల్లాఖాన్‌గార్ని కాంగ్రెస్ అభ్యర్థులుగా నియమించవలసినదిగా అభ్యర్థుల నిర్ణయసంఘం వారిని కోరుచూ తీర్మానించిరి. స్వ. వి.

పార్వతీపురం తాలూకా కాంగ్రెస్ సమావేశం

చికాకోల్, జులై 29: పార్వతీపురం తాలూకా కాంగ్రెస్ సంఘ సమావేశం ఎం. వి. రామమూర్తిపంతులుగారి అధ్యక్షతను జరిగినప్పుడు తాలూకాలో ధాన్య సేకరణలో ఉద్యోగులు అవలంబిస్తున్న విధానంవలన చిన్నరైతులు అనేకయిబ్బందులకు లోనైనారనీ కాంగ్రెస్ సంస్థ ప్రభుత్వమునందు అసంతృప్తి వెల్లడిస్తున్నారనీ, అందుచే యీ విధానమును వెంటనే రద్దుపరచుటయో, సరిదిద్దుటయో చేయవలెననీ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యవసాయదార్ల మహాసభను ఆగస్టులో చినబొండుపల్లి గ్రామంలో జరిపించుటకు నిర్ణయించారు. జిల్లాలోని చిన్నజమీందారీలను వెంటనే స్వాధీనం చేసుకోవాల్సిందని ప్రభుత్వాన్ని కోరారు. మద్యనిషేధకార్యక్రమం జయప్రదమగుటకు ఏజన్సీ సరిహద్దులలోగల సారాయికొట్లను మూసివేసేటట్లు మద్రాసుప్రభుత్వంవారు ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించాలని కోరారు. తాలూకాలో కనీసం రెండుచోట్ల చినబొండుపల్లి, ఎలిజినేట గ్రామాలలో వ్యవసాయ కూలీల అభివృద్ధిపాఠశాలలు ఏర్పాటు చేయాల్సిందనీ ప్రభుత్వాన్ని కోరారు. బరంపురం ఆంగ్రులపై యిటీవల జరియాలు జరిపిన అత్యాచారాన్ని ఖండిస్తూ, యిటువంటి సంఘటనలు ముందు ముందు జరుగకుండా అవసరమైనచర్యలు తీసుకోవలసిందని మద్రాసు, ఒరిస్సా ప్రభుత్వాలను కోరారు.

చీరాల పురపాలకసంఘ సమావేశం

చీరాల, జులై 30: చీరాల పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక జరిగినతరువాత ప్రథమ పర్యాయంగా సంఘసమావేశం నిన్న సాయంత్రం వైర్మన్ శ్రీ అన్నదాత నాగేంద్రుడుగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఆగస్టు 14 నుండి ప్రభుత్వమువారు చీరాల మునిసిపాలిటీలో ఆహార రేషనింగు పెట్టుచున్నందున దానిని ప్రతిఘటించమని కోరుచూ కొందరు ప్రజలు పెట్టిన అర్జీలను చర్చించవలసివున్నదని అధ్యక్షులు చెప్పగా కొందరుసభ్యులు వ్యతిరేకించారు. ఆ సమస్య అధికసంఖ్యాకుల ఓటుతో వాయిదా వేయబడెను.

భారతీయ కరణోద్యమ ప్రారంభోత్సవాలు

అఖిలభారత విద్యార్థి పరిషత్ జరుపుతున్న భారతీయ కరణోద్యమ సందర్భములో కావలిలో 29 వ తేదీన జరిగిన సభకు శ్రీ అనుమశెట్టి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ గాజుల ఆదిశేషయ్యగారు హిందీ భాషావశ్యకతను గూర్చి మాట్లాడిరి.

కంకుపూరులో 28 వ తేదీన రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు అను శ్రీ విప్పగుంట వీరాంజనేయులుగారి అధ్యక్షతక్రింద భారతీయ కరణోద్యమ సప్తాహ సభ జరిగింది.

విజయవాడ రోటరీ క్లబ్బు

విజయవాడ, జులై 29: స్థానిక రోటరీ క్లబ్బుకు కొత్త సంవత్సరానికి యీ కింది కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు రావు సి. సూర్యనారాయణమూర్తి, గౌరవ కార్యదర్శి డా॥ ఇ. ఎం శాస్త్రి, గౌరవ కోశాధికారి కె. నాగభూషణరావు, డైరెక్టర్లుగా పి. అప్పారావు, ఇ. కె. రాయ్, కె ఎస్. చినాయ్, కె. పి. శాస్త్రిగార్లు ఎన్నికైనారు.

Edited, Printed & Published by S.Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty St. Madras.

జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

తూర్పుగోదావరి

కాకినాడ, జులై 31: తూర్పుగోదావరిజిల్లా బోర్డుకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే సంఘం బిక్కిన వెంకటరత్నంగారి అధ్యక్షతన మొన్న సమావేశమై యీ దిగువవారిని ఆయాఫిర్కాల నుండి అభ్యర్థులుగా నిర్ణయించిరి:

చేట్లుబోయిన సత్యనారాయణ అంతర్వేదిపాలెం, నన్నా నాగాయణరావు రాజోలు, సూరిశెట్టి వెంకటస్వామి నాయుడు కడలి, సైనాల సాంబశివరావు మామిడికుదురు, సంకర నరసింహం నరేంద్రపురం, పస్మెత్స సత్యనారాయణరాజు కొత్తపేట, ముప్పెల్ల ఫేమయ్య (హరిజన) కొత్తపేట, సరిల్లపూడి రామచంద్రరావు అత్రేయపురం, మార్ని నరసన్న రాజమండ్రి, రావుల సూర్యరావు రాజానగరం, నీరుకొండ వెంకటరామారావు రఘుదేవపురం, ఎమ్. సుబ్బలక్ష్మి (స్త్రీ) రఘుదేవపురం, అత్తిలి సత్యనారాయణమూర్తి బూర్గుపూడి, పుల్లి సత్యనారాయణమూర్తి గోకవరం, కోరుపు తిమ్మయ్య జగ్గంపేట, ఒరుపుల కొండలరావు ఏలేశ్వరం, పంతిన దొరయ్య ప్రత్తిపాడు, మహమ్మద్ మీరాసాహెబు (ముస్లిం) ప్రత్తిపాడు, పర్వత సుర్రాజు రౌతులపూడి, పోకల సత్యనారాయణమూర్తి పెద్దాపురం ఏలేటి పద్మరాజు రాజమండ్రి, గంపేట, గొలుగూరి వెంకటరెడ్డి బిక్కవోలు, అడపాకుల జార్జీసు (క్రైస్తవ) బిక్కవోలు, మెర్ల వెంకట్రాజు మండపేట, మల్లిడి రామిరెడ్డి పోలేశ్వరం తిర్నాతి సూర్యనారాయణమూర్తి ఆలమూరు, నన్నపీర్రాజు రామచంద్రపురం, కుదప పట్టాభిరామయ్య పామర్రు, వాసంశెట్టి గనిరాజు వెంకటాయపాలెం, కొల్లపు అర్జయ్య (హరిజన) వంకట యపాలెం, చేగిరెడ్డి శేషరామరాజు తొత్తరముడి, బొంతు నాగసూర్యనారాయణపురం, తిరుపతి నాగన్న (హరిజన) అమలాపురం, భూపతిరాజు బంకటరామరాజు దేవరపల్లం, [illegible] శ్రీ శేషుపల్లి సత్యనారాయణ శాస్త్రి [illegible] యేగు, గాదిరాజు రామరాజు బిలెండపోలవరం, పరాసేని భారతీదేవి (స్త్రీ) బిలెండపోలవరం, పిరిపల్ల వెంకటరత్నం యండపల్లిపాలెం, వలసుబంట్ల సత్యం యండపల్లి, వేముగంటి పాపాయమ్మ (స్త్రీ) యండపల్లి, బండారు బ్రహ్మరాజు కాకినాడ, దాట్ల వెంకటసుబ్బరాజు గొల్లలమామిడాడ, కొండపల్లి అచ్చన్న చామర్లకోట, పట్టా తాతియ్య (హరిజన) చామర్లకోట, రావువెంకట జగ్గారావు కొత్తపల్లి, జ్యోతుల పల్లారావు పిఠాపురం, గోకేల సన్యాశిరావు గొల్లప్రోలు, గంధం నూకాలు (హరిజన) గొల్లప్రోలు, యనమల సూర్యారావు తేటగుంట, చిటికెల బ్రహ్మదేవుడు తుని, కొల్లాబత్తుల చిన కొండెడుగార్లు (హరిజన) తుని.

అనంతపురం జిల్లా బోర్డుకు కాంగ్రెస్ అభ్యర్థులనియామకం

అనంతపురం, జులై 29: అనంతపురం జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు తరపున పోటీచేయటానికి జిల్లాకాంగ్రెసు నిర్ణయసంఘం యీకింది అభ్యర్థులను నియమించింది. ఇది రాష్ట్రకాంగ్రెసు ఆమోదంకొరకు పంపబడింది.

అనంతపురం తాలూకా: పప్పూరు రామాచార్లు, ఎం. రాబియాబి, సంటూరు సుబ్బారాయుడు, పోటీలు రామిరెడ్డి, బి. ఈశ్వరరెడ్డి, టి. రాజశేఖరరెడ్డి, టి. ముష్కిన్ సాయి.

ధర్మవరంతాలూకా: కె. కృష్ణమాచార్లు, పుసులూరు ఎరికెలప్ప, వేముల వెంకటరంగయ్యశెట్టి, మాదినేని వెంకట్రుణప్ప, టి. హనుమంతరెడ్డి.

కళ్యాణదుర్గం తాలూకా: హెచ్. వెంకటేశ్వర్లు, గంగవరం కృష్ణమూర్తి, బి రామప్ప, బి కె రమణప్పశెట్టి, ఎ. ఆర్. హనుమంతరెడ్డి.

పెనుకొండ తాలూకా: జి. వి. సత్యనారాయణ, బి. రామిరెడ్డి, హెచ్. షేక్ అహమ్మద్, ఎ. చిదంబరరెడ్డి.

గుడిపాలతాలూకా: జి. రామశాస్త్రి, వై. వెంకటశివమ్మ, బి. రంగారెడ్డి, ఆర్. నరసింహప్ప, ఎ. శంకరప్ప.

హిందూపురం తాలూకా: ఎస్. ఆదినారాయణరావు, ఎం. సుబ్రహ్మణ్యశర్మ ఎం. పి. నరసింహారెడ్డి, ఎస్. నాగిరెడ్డి ఎం. కదిరప్ప.

కదిరి తాలూకా: డి. రామచంద్రారెడ్డి, తాయిరామయ్య, కె. సుబ్బిరెడ్డి, కె. వి. వేమారెడ్డి, బి. ఖాజా హెచ్ సాబు, డి. వెంకట శివారెడ్డి, దేశాయి రంగారెడ్డి.

గుత్తి తాలూకా: కె. హెచ్. కృష్ణమూర్తి రావు, కె. హనుమంతరెడ్డి, బొల్లిని ఓబళేశప్ప, బాలచెన్నారెడ్డి, కె వెంకటరెడ్డి, డి. రామన్న, కె. హుసేన్ పీరాసాబు.

తాడిపత్రి తాలూకా: పలిసిరెడ్డి పాపిరెడ్డి, మాదినేని నారాయణప్ప, నామాల నారపరెడ్డి, ఎం. పర్వతయ్య, జి. వెంకటరెడ్డి, రాజారెడ్డి.

బళ్ళారి

ఆదోని, జులై 31: బళ్ళారి జిల్లా బోర్డుకు ఆదోని, ఆలూరు, రాయదుర్గ తాలూకాలనుండి యీదిగువవారిని కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయ సంఘం వారు ఎంధారు: కనేకల్లు ఎం. వెంకటరమణప్ప, హొన్నూరప్ప (హరిజన), బొమ్మనహాళు డి. నారాయణస్వామి, రాయదుర్గంఆర్. ఎస్. బసవనగౌడుగార్లు, ఆలూరు హెచ్. రామిరెడ్డి, ఈళాలనుండి డి. మలారెడ్డి, చిప్పగిరి పి. లోకిరెడ్డి చిప్పగిరి ఎ. చిన్నప్ప, (క్రైస్తవ) పెద్ద హొతూరు అభ్యర్థులకు సరుగా ఓట్లు రావడము చేత రాష్ట్ర కమిటీవారి అభిప్రాయానికి పంపడమైనది. ఆదవానిలో హెచ్. వెంకటేశ్వరరావు, ప్రమీలా దేవి (స్త్రీ) నందవరం - కె. పి తిమ్మారెడ్డి, ఎమ్మిగనూరు - కె హనుమంతరెడ్డి, మిర్జా ఇబ్రాహింబేగ్ (ముస్లిం) పెద్దతుంబళం - పి. శంకరరెడ్డి, కొత్తకోట - పి. బసవగౌడు, కోస్గి - కాలె పరమేశ్వరప్ప గార్లు.

స్వ. వి.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సెలక్షన్‌కమిటి సమావేశము

తెనాలి జులై 30: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంచే నియమింపబడిన జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు శ్రీ ఆలపాటి వెంకట రామయ్య, ఆరె వీరారెడ్డి, యిరుసల పాటి గోవిందరావు, గోగినేని వెంకటసుబ్బయ్య, పోతరాజు విశ్వనాథశర్మ గార్లలో శ్రీ ఆలపాటి వెంకట రామయ్య (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) ఆరె వీరారెడ్డి (కార్యదర్శి) గార్లు సదరు సెలక్షన్ కమిటీనుండి రాజీనామా నిచ్చిరి. మిగతా ముగ్గురుసభ్యులు నిన్నటి దినం ఇచ్చటి జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై సదరు సెలక్షను కమిటీకి శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. యీ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు వచ్చిరి. స్వ. వి.

కార్పొరేషను నీటివసతి

మదరాసు కార్పొరేషను నగరానికి నీటివసతి ఎక్కువ చేయుటకు, మురికినీటి స్కీములకుగాను ప్రభుత్వంవారు రూ 14½ లక్షలు ఋణం యిచ్చిరి.

కార్పొరేషను ప్రాథమిక పాఠశాలల బిడ్డలకు పాలు ఉచితంగా సప్లయి చేయుటకు 11½టన్నుల పాలపవుడరు మదరాసు ప్రభుత్వంవారు సప్లయి చేసిరి.

ప్రకటన

బెంగాల్ నాగపూర్ రైల్వే

పై ప్రయాణీకులు తాను ప్రయాణము చేయదలచిన రైలియనులో చోటు లేకపోవుటచేత తప్ప, యితర యే కారణము చేతనైనా ప్రయాణము చేయజాలకపోయినచో, సదరు ప్రయాణీకులు, రైలియాన బయలు దేరి వల్లిన 3 గంటలలోగా, స్టేషను రిజర్వు చేయబడని అట్టి టిక్కెటులను ఆయాస్టేషను మాస్టరుకు యిచ్చివసూలు, టిక్కెటు బారీ చేసిన స్టేషనుయొక్క లేదా బుకింగు ఆఫీసు యొక్క లేదా ఏజన్సీయొక్క స్టేషను మాస్టరు టిక్కెటు 1 శేరు 0-2-0 వంతున క్లర్కేజి చార్జి మినహాయించుకొని మిగతా టిక్కెట్టు చార్జి వాపసుచేయును.

పైతరగతి ప్రయాణీకుల నౌకరులయొక్కవాడని టిక్కెట్లమీద కూడ అదే విధముగా క్లర్కేజి చార్జి మినహాయించి మిగతా టిక్కెట్టు చార్జి వాపసు చేయబడును.

అట్టి టిక్కెట్టు చార్జి వాపసును గోరు క్లెయిముదారులకు 1-8-1949 తేదినుండి ఒక క్లర్కేజి రసీదు ఆ యా స్టేషను శిబ్బందిచే యివ్వబడును. సదరు రసీదులో, యివ్వబడిన టిక్కెట్టు వివరములు, వసూలు చేసిన క్లర్కేజి చార్జి నిరమింపబడి యుండును.

క్లర్కేజి చార్జిలోను మిగతా టిక్కెట్టు చార్జి వాపసు తీసుకొనునప్పుడు ప్రజలు ఆయాస్టేషను శిబ్బందినుండి క్లర్కేజిరసీదును అడిగి తీసికొనవలసినదిగా కోరబడుచున్నారు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.
27-7-1949.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

రు. 25,800 లు బర్తను కోల్పోయిన ఇల్లాలుకు



అది దుర్భరమైన ఆపద!
ఆమె భర్త ఆకస్మికంగా మరణించాడు. కాని, "క్రిసెంట్" ధర్మమా అని అతిదారుణమైన దుష్ఫలితాలు సకాలంలో నివారింపబడ్డవి. రు. 3,800 లు మాత్రమే ప్రీమియం చెల్లించగా రు. 25,800లకు క్లెయిము నిరాలస్యంగా పరిష్కరింపబడింది.

విధివశంగా కలిగే విపత్తులకు క్రిసెంట్ పాలిసీ నిశ్చయమైన రక్ష. క్రిసెంట్ కంపెనీ సకాలంలో సానుభూతితో చేసే సేవ, మిక్కిలి సహాయకరమైన ఈ కంపెనీయొక్క బీమా పద్ధతులు ఎట్టి దుర్భర పరిస్థితులలో నైనా మిమ్ము ఆదుకొని మీమనసుకు ఊరటను ఆశాజ్యోతిని ఇవ్వగలవు.

మీ అవసరాలకు అనుకూలపడే పాలిసీ ఉన్నది.

ది క్రిసెంట్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్.
స్థాపితము 1919
లాల్‌గిర్ ఛేంబర్స్, టామరిండ్ లేన్, ఫోర్టు, బొంబాయి.
మద్రాసు: ఎన్. టి. రెడ్డియార్, మేనేజరు, పురుషోత్తం బిల్డింగ్, వాకాంటు రోడు.

MAS 365